నవతెలంగాణ 1
హైదరాబాద్
బుధవారం 11 జనవరి 2023

ఫిబ్రవరి 5న తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మొట్టమొదటి తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనం నిర్వహించాలని తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. ఫిబ్రవరి 5వ తేదీన హైదరాబాద్ ఆబిడ్స్ తిలక్ రోడ్డులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే ఈ సమ్మేళనంలో బాలసాహిత్య స్వరూపం, తెలంగాణలో బాలసాహిత్య వికాసం, పాఠశాలలు-లలిత కళావేదికలు, బాలమేధావులతో ముఖాముఖి అని నాలుగు సదస్సులుంటాయి. బాలసాహిత్య రచయితలను, పాఠశాల స్థాయిలో బాలలను రచయితలుగా మలచే విషయంలో విశేష కృషినందిస్తున్న ఉపాధ్యాయులను ఒక వేదిక మీదకు తేవడం లక్ష్యమని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు సదస్సుల్లో ప్రసంగించే వక్తలను పరిషత్తు ఎంపిక చేస్తుంది. బాల సాహిత్య రచయితలు పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించి రచనలకు ప్రాచుర్యం కల్పిస్తున్న ఉపాధ్యాయులు ప్రతినిధులుగా పాల్గొనవచ్చు. ఈనెల 20వ తేదీలోగా 9603727234 వాట్సాప్ నెంబర్లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. తమ కృషి గురించి క్లుప్తంగా పేర్కొంటే దాని ఆధారంగానే ఎంపిక జరుగుతుంది. ప్రతినిధులు తమ సొంత ఖర్చులతో రావాల్సి ఉంటుంది.

తాగునీటి సమస్యలు, పెండింగ్ పనులపై అధికారులతో సమావేశం

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ డివిజన్‌లో నెలకొన్న సివరేజీ తాగునీటి సమస్యలు, పెండింగ్ పనులపై వాటర్ వర్క్స్ డివిజన్-4, జీఎం జాన్ షరీఫ్, డీజీఎం శ్రీనివాస్, మేనేజర్ స్వామి, ఎలక్ట్రికల్ డీజీఎం వెంకటకృష్ణ, మేనేజర్ చారితో మంగళవారం ఖైరతాబాద్ పి.విజయారెడ్డి సమావేశమయ్యారు. అత్యధికంగా డివిజన్ పరిధిలో సివరేజీ సమస్య ఉందన్నారు. దానికి ప్రధాన కారణం సెక్రటేరియేట్‌లో ఉన్న సివరేజీ మ్యాన్ హెూల్స్ శిథిలం కావడమే అన్నారు. వాటర్ వర్క్స్ బోర్డ్ ఆఫీస్ నుంచి ఎన్టీఆర్ గార్డెన్, వయా డాక్టర్ కార్స్ డబుల్ బెడ్ రూమ్ ఇంద్ర నగర్ కాలనీ ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వరకు ఉన్న ఏ - మెయిన్ రెగ్యులర్ గా డీ-సిల్టింగ్ చేయకపోవడం వల్ల ఓవర్ ఫ్లో ఆగుతూ ఉన్నదని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో దారుల్ షిఫా ఉన్నత పాఠశాల

- కూలిపోయిన ప్రహరీ, కుక్కల హల్చల్..
- దుర్గందంలో టాయిలెట్స్
- అమలుకు నోచుకోని మనబస్తీ-మనబడి
- ఆందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ధూల్ పేట్

కూలిన గోడలు.. అస్తవ్యస్తమైన టాయిలెట్స్.. కుక్కల విహారం.. శిథిలమైన ప్రహరీ గోడలు.. బండలు. ఇదీ పాతబస్తీ దారుల్ షిఫా ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుస్థితి.

పాతబస్తీ దారుల్ షిఫా ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనల మధ్య చదువులు కొనసాగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పాఠశాలకు భద్రతగా ఉండే ప్రహరీ గోడ కూలిపోవడంతో ఆ గోడ దూకి కుక్కలు పాఠశాలలో విహారం చేస్తున్నాయి. విద్యార్థులు తిరగాల్సిన చోట కుక్కలు విహారం చేస్తున్నాయి. ప్రహరీ గోడ అటు ఇటు దూకుతూ కుక్కలు తిరుగులడుతూ.. మొరుగుతూ దాడి చేస్తున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయపడుతున్నారు. ఎప్పుడు ఏమవుతుందో అని ఆందోళన చెందుతున్నారు. బహదూర్‌పురా డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి కార్యాలయం సమీపంలో ఇలా ఉండటం గమనార్హం. డిప్యూటీవో ఉన్న ఈ పాఠశాలలోనే



ఇలా ఉంటే పాతబస్తీలోని ప్రభుత్వ పాఠశాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని పలువురు ప్రత్యక్షంగానే మాట్లాడుతున్నారు.

దుర్గందంగా టాయిలెట్స్..

పాఠశాలలోని టాయిలెట్స్ దుర్గంధభరితంగా మారాయి. అపరిశుభ్రంతో ముక్కు పుటలు అదిరే దుర్వాసన వెదజల్లుతుంది. విద్యార్థినులు మూత్రశాలలకు వెళ్లాలంటనే జంకాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పాఠశాలలోనే ప్రాంగణపు బండలు శిథిలమయ్యాయి. విద్యార్థులు తిరుగులాడుచుండగా అటు ఇటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. ప్రహరీ సరిగా లేకపోవడంతో పరిసర ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతుండటంతో విద్యార్థులు స్కూలుకు రావాలంటేనే జంకుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.

మన బస్తీ-మన బడి ఏది..?



ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా విద్యార్థుల కోసం మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన మన బస్తీ-మన బడి ఆచరణకు నోచుకోవడం లేదు. దారుల్ షిఫా ఉన్నత పాఠశాలలో మచ్చుకు కనబడటం లేదు. పాఠశాల ప్రహరీ భద్రత లేక అస్తవ్యస్తంగా.. టాయిలెట్స్‌తో నిత్యం ఇబ్బందులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు గురవుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో మౌలిక వసతులు, భద్రత కల్పించేందుకు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రయివేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రయివేటు యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు కాలేజీలను యూనివర్సిటీలుగా మారుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎత్తి వేశారన్నారు. ఇది ఒక పథకం ప్రకారం పేద కులాలకు ఉన్నత, సాంకేతిక విద్య అందకుండా చేసే కుట్రగా అభివర్ణించారు. ప్రయివేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీ, పార్లమెంట్‌లో చట్టం చేసిందనీ, అప్పటి నుంచే ప్రయివేట్ ఇంజినీరింగ్, పీజీ, మెడికల్ కాలేజీల్లో రిజర్వేషన్లు అమలు



చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రయివేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ వర్గాలకు రిజర్వేషన్లు పెట్టకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారనీ, వారిని చదువుకోకుండా చేసే కుట్రలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రూ.4,500 నుంచి రూ.20 వేలకు స్కాలర్ షిప్‌లను పెంచాలనీ, పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నేతలు జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, అనంతయ్య, నర్సింగ్ గోజు, నిఖిల్, మణికంఠ, శ్రీనివాస్, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఓయూలో నిరసన



నవతెలంగాణ-ఓయూ

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేస్తుంటే, ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తోందని అభ్యర్థులు ఆరోపించారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట మంగళవారం అక్రమ అరెస్టులను నిరసిస్తూ నల్ల రిబ్బన్లతో అభ్యర్థులు నిరసన చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి పోలీసు అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రధాన డిమాండ్లు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలనీ, రన్నిం గ్‌లో అర్హత సాధించిన వారికి మెయిన్స్‌కి అవకాశం కల్పించాలనీ, తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలపాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించాలని కోరారు. లేదంటే తమ డిమాండ్ల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, టీజేవైఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుఅరుణ్‌కుమార్, సలీంపాషా, ఓయూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య, ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థుల పోరాట నాయకుడు ఉప్పల ఉదయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ ఓయూ ఉపాధ్యక్షులు లెనిన్, అభ్యర్థులు రఫీ, అనిల్, సురేష్, వెంకటేష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

జనవరి రేషన్ వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతినెలా 5వ తేదీన పంపిణీ చేయాల్సిన రేషన్ సరుకులు ఇప్పటి వరకు డీలర్లకు చేరలేదనీ, దాంతో ఈనెల రేషన్ పంపిణీ ప్రారంభం కాలేదనీ, ఈ సమస్యపై ప్రభుత్వం చర్యలు తీసుకుని వెంటనే రేషన్ కోటాను విడుదల చేయాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై అధికారులను సంప్రదించగా 'ఈపాస్'కు సంబంధించిన టెక్నికల్ సమస్యలు ఉన్నాయనీ, వాటిని సరిచేసిన అనంతరం మాత్రమే సరఫరా జరుగుతుందనీ, సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపినట్టు చెప్పారు. సాంకేతిక సమస్య ఎన్నిరోజుల్లో పరిష్కారం అవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొందనీ, ఈ తరుణంలో మ్యానువల్ విధానంలో రేషన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా కనీసం రేషన్ సరుకులు కూడా దొరకని పరిస్థితికి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యమే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా పౌరసరఫరాల అధికారులు వెంటనే డీలర్లకు రేషన్ సరుకులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పండగ సందర్భాల్లో చక్కెర, వంటనూనె, కందిపప్పు లాంటి సరుకులు అదనంగా ఇచ్చే సాంప్రదాయాన్ని తిరిగి ప్రారంభించాలనీ, ఈ సంక్రాంతి పండుగకు అదనపు రేషన్ చక్కెర, వంటనూనె, గోధుమలు, బియ్యం, కందిపప్పు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నీరాకు వేదామృతం పేరు పెడితే కించపరిచినట్టు ఎలా అవుతుంది



- వేదామృతం అనే పదం వాడకూడదని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

స్వచ్ఛమైన ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం పేరు పెడితే కించపరిచినట్టు ఎలా అవుతుందని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బలగాని బాలరాజు గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బ్రాహ్మణ సంఘాలు ఇలాంటి వ్యతిరేకమైన ఆలోచనలను మానుకోవాలని హితవు తెలిపారు. ప్రకృతి సిద్దంగా తాటి, ఈత చెట్ల నుంచి సూర్యరశ్మిరాకముందే తీసే స్వచ్ఛమైన పానీయం అని నీరా అని స్పష్టం చేశారు. కొన్ని బ్రాహ్మణ సంఘాలు దీన్ని అనవసరంగా రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. వేదామృతం అనే పదం వాడకూడదని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అమృతం అంటే సురా అని, సురా అంటే నీరా అని, నీరా అంటే ఖండిస్తున్నాం అన్నారు. అమృతం అంటే సురా అని, సురా అంటే నీరా అని, నీరా అంటే కల్లు అని అవగహణ లేని వారు తప్పుడు మాటలతో రాష్ట్రంలోని లక్షలాది మంది గీతా వృత్తిదారులను అవమానించడమే అవుతుందన్నారు. ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బ్రాహ్మణులు లేకుండా ఎల్లమ్మ గుడులు, కాటమయ్య, గ్రామ దేవతల గుడులు నిర్మించి బహుజనుల రాజ్యస్థాపన చేశారనీ, నేడు మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాపన్నగౌడ్ స్ఫూర్తితో నెక్లెస్ రోడ్డులో నీరాకు వేదామృతం అని పేరుపెట్టడాన్ని హర్షిస్తున్నాం అన్నారు. వేదామృతం అనే పదాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమన్వయ కమిటీ చైర్మన్ గడమీది విజయ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

18-22 వరకు సీఐటీయూ ఆలిండియా మహాసభలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బెంగళూరు సిటీలో ఈనెల 18-22వ తేదీ వరకు జరుగుతున్న సీఐటీయూ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్ డివిజన్‌లోని ఎస్పీఆర్ హిల్స్‌లో మంగళవారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జోన్ కన్వీనర్ స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5వ తేదీన సీఐటీయూ, రైతు సంఘం, రైతు వ్యవసాయ కూలీల సంఘం, సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ



కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ జూబ్లీహిల్స్ నుంచి పెద్ద ఎత్తున కార్మికులు ఢిల్లీ బయలుదేరడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.బాలయ్య, టి. భాగ్యరాజ్, బి.లక్ష్మణ్, ఆర్ జైపాల్, సాయిలు, మొగులయ్య, బుజ్జమ్మ, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల భర్తీకి వెంటనే అనుమతివ్వాలని వినతి

నవతెలంగాణ-ఓయూ

విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల భర్తీకి వెంటనే అనుమతి ఇవ్వాలని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గవర్నర్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్‌కు విజ్ఞప్తి చేసింది. పదేండ్లుగా అధ్యాపకుల నియామకాలు లేకపోవటంతో రోజు రోజుకూ యూనివర్శిటీల్లో అధ్యాపకుల సంఖ్య తగ్గుతూ వస్తోందని గవర్నర్‌కు గుర్తు చేశారు. టీఎస్ ఫుటా చైర్మన్ ప్రొ.రాగి మల్లికార్జున రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రొ.జి.మల్లేశం నేతృత్వంలోని బృందం మంగళవారం రాజ్ భవన్‌లో గవర్నర్ ను కలిసి విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. సీనియర్ ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందుతుండటంతో విశ్వవిద్యాలయాల్లోని విభాగాలన్నీ ఖాళీ అవుతున్నాయనీ, వారి స్థానంలో పార్ట్ టైం, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొస్తున్నారని గవర్నర్ కు చెప్పారు. రెగ్యులర్ అధ్యాపకులు లేకపోవటంతో న్యాక్ గ్రేడింగ్ నష్టపోతున్నామనీ, ఫలితంగా యూజీసీ, రూసా నిధులు రాకుండా పోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2017లో విశ్వవిద్యాలయాల్లో 1,061 అధ్యాపక పోస్టులను మంజూరు చేసిందనీ, అయితే రకరకాల న్యాయ వివాదాల నేపథ్యంలో విశ్వవిద్యాలయాలు వాటిని భర్తీ చేయలేక పోయాయన్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్శిటీస్ కామన్ రిక్రూట్ మెంట్ బోర్డును తీసుకొచ్చిందని తెలిపారు. అయితే ఇది గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉందనీ, దీన్ని అనుమతిస్తే కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా యూనివర్శిటీల్లో అధ్యాపకు ఖాళీలను నింపడానికి మార్గం సులువవుతుందని ఫుటా టీఎస్ బృందం గవర్నర్‌కు తమ అభిప్రాయాన్ని తెలియజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో ఫుటా టీఎస్ సెక్రెటరీ జనరల్ ప్రొ.విద్యాసాగర్, ఉస్మానియా టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రొ.జి.మల్లేశం, ఔటా కోశాధికారి డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, టీఎస్ ఫుటా సభ్యులు డాక్టర్ వనజ ఉదయ్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు చేరేలా ఏర్పాట్లు

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు చేరేలా ఏర్పాట్లు జరుపుతున్నామని డిప్యూటీ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తార్నాక డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్, కార్మిక నేత, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, అధికారులు, నేతలతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపకరించేలా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. మానికేశ్వరీనగర్, ఓయూ క్యాంపు, తార్నాక, చింతల్, గోకులనగర్, చంద్రబాబు నగర్, లక్ష్మీనగర్, లాలాపేట, ఆర్య నగర్ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పాదయాత్ర నిర్వహించి చెక్కులను పంపిణీ చేయడంతోపాటు స్థానికుల సమస్యలను కుడా అడిగి తెలుసు



కుని పరిష్కరించాలని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. మానికేశ్వరీనగర్‌లో హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనీ, వివిధ ప్రాంతాల్లో సివరేజీ పైప్ లైన్లు ఏర్పాటు చేయాలనీ, చింతల్ ప్రాంతంలో నాలా పై స్లాబ్ నిర్మించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. రూ.32 లక్షల కు పైగా విలువ చేసే 29 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 6 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

సమాజానికి మంగలి కులస్తుల సేవలు ఎనలేనివి



- బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆధునిక సమాజ నిర్మాణంలో ప్రగతి కారకులుగా మంగలి కులస్తుల సేవలు ఎనలేనివని బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. నాగరికత రూపకల్పనలో మానవ సమాజానికి వీరు సేవలు అనితర సాధ్యమైనవి అన్నారు. మంగళవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్-2023 ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నాగరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కడాలేని విధంగా సెలూన్స్‌కు ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను తెలంగాణలో అందిస్తున్నట్టు తెలిపారు. సంఘం నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన అన్ని అంశాలను సీఎం కేసీఆర్‌కు నివేదిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొరటాల యాదగిరి, రిజిస్టర్ కో-ఆపరేటివ్ సొసైటీ రిటైర్డ్ ఎస్.రామనంద స్వామి, కంటెస్టు ఎమ్మెల్సీ మల్లగల గురప్ప, క్రిమినల్ కోర్టు సీనియర్ అడ్వకేట్ భూపాల్, రాష్ట్ర కార్యదర్శి ఎం. రామచందర్, రాజ్, హరినాథ్, శ్రీనివాస్, ప్రముఖ కవి డాక్టర్ రాపోలు సుదర్శన్, శ్రీధర్ మురాహరి, యాదాద్రి కళ్యాణకట్ట అధ్యక్షులు జానకిరామ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



త్వరలో కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి

నవతెలంగాణ-అడిక్ మెట్

కమ్యూనిటీ హాల్‌లో పనులను త్వరగా పూర్తి చేయిస్తాం అని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. మంగళవారం అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కార్పొరేటర్ అశోక్ నగర్ లైబ్రరీ హాల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రం కార్పొరేటర్‌కు సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌తో మిగిలి ఉన్న పనులను పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అసోసియేషన్ సభ్యులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు బి.రామ్మూర్తి, కార్యదర్శి బి.సూర్యప్రకాష్, కోశాధికారి జె.రమేశ్, సభ్యులు ఎం.నాగలక్ష్మి, ఎం వి వి. సూర్యనారాయణ, వై.శ్రీ రామ్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం



- సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్

నవతెలంగాణ-ధూల్ పేట్

కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదనీ, హక్కుల సాధనకు పోరాటమేనని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్ అన్నారు. సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నా దేశంలో ఉన్న పేద, కార్మిక ప్రజల గురించి పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికే అనేక కార్మిక హక్కులను కలరాస్తున్నారన్నారు. కరోన కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ మందగించిందనీ, కరోనా నుంచి దేశం కోలుకున్న తర్వాత కూడా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ నిలబెట్టిన పరిస్థితి లేదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు రూ.11లక్షల కోట్లు రాయితీలుగా ఇచ్చిందన్నారు. ఇది చాలదన్నట్టు కార్పొరేట్లకు 10శాతం పన్ను తగ్గించి దేశానికి రూ.లక్షా 84వేల కోట్ల నష్టం కలిగించారని తెలిపారు. ఇలా ప్రతీది కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలు 6 4కంపెనీలు మూసివేశారన్నారు. దీనికి తోడు బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, ప్రజలపై ధరల భారం మోపుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నాంని తెలిపారు. ఈ ప్రభుత్వం గద్దె దిగే వరకు సీఐటీయూ పోరాటాలు చేస్తుందనీ, ఇందుకు ఈ మహా సభలో దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

డా.లక్ష్మి, డా.నిరంజన్ రెడ్డి మరణం సైకాలజీ రంగానికి తీరని లోటు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ లక్ష్మి నిప్పాని, ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కె.నిరంజన్ రెడ్డి మరణం సైకాలజీ, క్లినికల్ రంగానికి తీరని లోటని ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పిస్తూ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి నిప్పాని సంఘంలో చేరిన నాటి నుంచి క్రియాశీలకంగా పని చేశారని కొనియాడారు. సైకాలజీ రంగానికి తన వంతు కృషి చేస్తూ ఒక మంచి మానవతా వాదిగా ఎల్లప్పుడూ చిరు నవ్వును చిందిస్తూ తన మాటలతో సమవేశాల్లో సైకాలజిస్టులలో ఉత్సాహాన్ని నింపేవారని గుర్తు చేశారు. సంఘం కార్యక్రమాల్లో వ్యాఖ్యాతగా వ్యవహరించి, అందరి హృదయాలను దోచుకున్నారన్నారు. నిజంగా గొప్ప మనస్తత్వవేత్త, వ్యాఖ్యాతను తమ అసోసియేషన్ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మరణానికి సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు



సానుభూతి తెలిపారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో సైకాలజీ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కె.నిరంజన్ రెడ్డి అని కొనియాడారు. అతను 12 ఏండ్లుగా తమతో పాటు అనేక మంది మనస్తత్వవేత్తలకు శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు. సైకాలజీ రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. సైకాలజీ విభాగంలో పితామహుడిగా గుర్తింపు పొందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ నిరంజన్ రెడ్డి మరణం సైకాలజీ రంగానికి తీరని లోటనీ, ఆయన ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంపటి రాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ షర్మిల కున్ను, డాక్టర్ మనోహర్, ఎ.సుధాకర్, శ్రీపూజ, నాయకులు కృష్ణ సాహితి, డాక్టర్ శివరామ ప్రసాద్ పాల్గొని, సంతాపం వ్యక్తం చేశాయి.



సోమాజిగూడ డివిజన్ పరిధిలోని పంజాగుట్ట పోచమ్మ బస్తీలో కొద్దిరోజులుగా పెండింగ్‌లో ఉన్న నూతన డ్రయినేజీ పైప్ లైన్ పనులను వాటర్ వర్క్స్ మేనేజర్ మమత, వినోద్‌తో కలిసి స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ పరిశీలించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు హైమద్, సర్గు రమేష్,వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు డివిజయకుమార్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారా హిల్స్

రవీందర్ నాయక్ నగర్ కాలనీ కమిటీ హాల్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ధూల్ పేట్

రవీందర్ నాయక్ నగర్ కాలనీ కమిటీ హాల్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఏ.కృష్ణ నాయక్ కోరారు. రవీందర్ నాయక్ నగర్ కాలనీ బంజారా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవీందర్ నాయక్ నగర్ కాలనీలో గిరిజనులు ఎంపికైన అభ్యర్థులు వారు ఆర్థిక పరిస్థితి వల్ల ప్రవేట్ కోచింగ్ వెళ్లలేని పరిస్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి కోసం పోలీసు వారి సహకారంతో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. అవకాశం ఉంటే తమ వంతు గిరిజన ప్రజలకు సహాయం చేస్తానని సానుకూలంగా డీసీపీ స్పందించినట్టు తెలిపారు. దీంతో డీసీపీకి రవీంద్ర నాయక్ నగర్ కాలనీ బంజారా వెల్ఫేర్ కమిటీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రవీంద్ర నాయక్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు కిషన్, రవి నాయక్, రాజేష్, బలరాం, తదితరులు పాల్గొన్నారు.



టెక్నాలజీ కళాశాలకు రూ.15 లక్షలు విడుదల

నవతెలంగాణ-ఓయూ

ఓయూ టెక్నాలజీ కళాశాలకు కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ వారు ఇటీవలే రూ.15 లక్షలు విడుదల చేసినట్టు ప్రిన్సిపాల్ ప్రొ. చింత సాయిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెక్నాలజీ కళాశాలలో 2022లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా పంపిన ప్రతిపాదనల్లో బాగంగా మురుగు నీటిని శుద్ధి చేస్తూ దాని నుండి విద్యుత్ తయారీ చేసే యంత్రాన్ని కనుకొంటున్నారు. సదరు యంత్రాన్ని మరింతగా వృద్ధి చేయడానికి, ఇంకా మరిన్ని పరిశోధనలు చేయడానికి ఈ నిధులు వినియోగించనున్నారు. వీటితోపాటు 16 రకాల వివిధ అంశాలపై కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీస్ కు ప్రతిపాదనలు పంపినట్టు ప్రిన్సిపాల్ చెప్పారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా



నవతెలంగాణ-ఎల్బీనగర్

చైతన్యపురి డివిజన్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా కోరారు. ఈమేరకు మంగళవారం ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ చైతన్యపురి డివిజన్‌లోని సాయినగర్ ఐసీఐసీఐ బ్యాంక్, శివాజీ విగ్రహం, దుర్గానగర్ గౌతం స్కూల్, జీనియస్ గ్రామర్ స్కూల్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. దీంతో విద్యార్థులు, ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. బారికేడ్లు, రబ్బరు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను తొలగించాలని విజ్ఞప్తిచేశారు.

దశలవారీగా డివిజన్ అభివృద్ధి

- రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌ను దశలవారీగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి అన్నారు. మంగళవారం డివిజన్‌లోని పాత రామంతపూర్‌లో రూ.ఏడు లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బండారు వెంకట్రావు, బుర్ర రాజేశ్వర్, మామిండ్ల సుధాకర్ యాదవ్, పడిగం నగేష్, ముస్తాక్, కపిల్ గౌడ్, వేముల తిరుపతయ్య, స్థానికులు పాల్గొన్నారు.

మన్నెగూడలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

- 13, 14వ తేదీల్లో నిర్వహణ
- జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా నాయకులు కె. శంకర్ నాయక్ పిలుపు



నవతెలంగాణ-మీర్‌పేట్

ఈనెల 13, 14వ తేదీల్లో మన్నెగూడలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా టీఎస్ యూటీఎఫ్ నాయకులు కె.శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13, 14వ తేదీల్లో మన్నెగూడలో జరగనున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో విద్యా రంగంలో వస్తున్న మార్పులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ఈ మహాసభల్లో కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి శైలజ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో బాలాపూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు జి.శంకరయ్య, చెన్నపనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెంగళూరులో సీఐటీయూ అఖిలభారత మహాసభలు

- ఈనెల 18 నుంచి 22 వరకు నిర్వహణ
- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కాడిగళ్ల భాస్కర్
- రామన్నగూడలో సీఐటీయూ జెండావిష్కరణ

నవతెలంగాణ-తుర్కయాంజల్

ఈనెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో నిర్వహించనున్న సీఐటీయూ అఖిలభారత 17వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కాడిగళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాగన్నగూడలోని సీఐటీయూ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కాడిగళ్ల భాస్కర్ హాజరై జెండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేకుండా సీఐటీయూ పోరాడుతుందన్నారు. ఈనెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో జరగనున్న సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభలకు కార్మికవర్గాన్ని సంసిద్ధులను చేయడం కోసమే జెండావిష్కరణలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులతో శ్రమ దోపిడీ చేయించుకుంటూ దేశ సంపదను కార్పొరేట్, పెట్టుబడుదారులకు అప్పనంగా కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపున రైతు వ్యతిరేక చట్టాలను, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. ఈనేపథ్యంలో బెంగళూరులో జరగనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభలు అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని అన్నారు. భవిష్యత్తులో నరేంద్ర మోడీ విధానాలపై పోరాడేందుకు మహాసభల్లో అనేక అంశాలను చర్చిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, సీఐటీయూ నాయకులు గుర్రం జంగయ్య, ఎన్.యాదయ్య, బిక్షపతి, మురళి, మేతరి నవీన్



కుమార్, మంకాల రవి, వెంకటయ్య మున్సిపల్ కార్మికులు జంగమ్మ, అండాలు, యాదమ్మ, నర్సమ్మ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం లేబర్ అడ్డా వద్ద..

వనస్థలిపురం: ఈనెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో జరగనున్న సీఐటీయూ అఖిలభారత 17వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య కోరారు. ఎల్‌బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులతో శ్రమ దోపిడీ చేయించుకుంటూ దేశ సంపదను కార్పొరేట్, పెట్టుబడుదారులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో జరగనున్న సీఐటీయూ అఖిలభారత 17వ మహాసభలను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో



సీఐటీయూ వనస్థలిపురం లేబర్ అడ్డా కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, సైదులు, మహేష్, నరసింహ, సామేలు, పి. రవి, ఆర్ యాదయ్య, యాదయ్య యాదవ్, అడ్డా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట పస్తులుండాలా?

- సంక్రాంతిలోగా 'రేషన్' పంపిణీ చేయాలి
- సీపీఐ (ఎం) మండల కార్యదర్శి ఎన్ సబిత

పతెలంగాణ-ఘట్‌కేసర్



సంక్రాంతిలోగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి ఎన్ సబిత కోరారు. మంగళవారం ఘట్‌కేసర్ తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సబిత మాట్లాడుతూ మండలంలో రేషన్ సరుకులు అందక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడే నిత్యావసర సరుకులు ప్రభుత్వం వాయిదా వేసిందని, పేదలు పండుగ పూట పస్తులుండాలా? అని విమర్శించారు. గతంలో పండుగల సందర్భంగా రేషన్ షాపులో పప్పు, ఉప్పు నూనెలు, చక్కెర, గోధుమలు, కిరోసిన్, నిత్యావసర సరుకులు ఇచ్చేవారని ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. సంక్రాంతి మూడు రోజుల్లో ఉండగా నేటికి రేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే తన ఆలోచనను విరమించుకొని వెంటనే 16 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కె చంద్ర మోహన్ ఎండీ హసీనా పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇవ్వాలి: రాంరెడ్డి

ఎల్బీనగర్: పేదలకు వెంటనే రేషన్ బియ్యం ఇవ్వాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాం రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ ముందు రాష్ట్ర ప్రభుత్వం పేదల పొట్ట కొడుతుందని వాపోయారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 9 రకాల నిత్యావసర వస్తువులు ఇచ్చిందని రాంరెడ్డి గుర్తు చేశారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బియ్యానికే పరిమితం చేసిందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నర్సింహ యాదవ్, చరణ్ రెడ్డి, స్వర్ణ మాధవి, సౌమ్య రెడ్డి, కవిత, సంగీత, మాధవి, విద్యారెడ్డి, సరితా పాల్గొన్నారు.



మేడిపల్లిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం చెంగిచెర్ల ప్రాంతంలో మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవర్ధన గిరి నేతృత్వంలో వాహనాల సోదాలు చేపట్టారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రక్షణ కల్పించేందుకు వీలుగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేందుకు గాను ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిధిలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తుల కనపడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు చేపట్టిన తనిఖీలకు వాహనదారులు సహకరించి పోలీసులు అడిగిన సమాచారం అందజేయాలని కోరారు.

పేదల గుడిసెలు కూల్చివేత అక్రమం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు

నవతెలంగాణ-సంతోష్‌నగర్

సైదాబాద్ లోకాయుక్త కాలనీలో ప్రభుత్వయేతర భూముల్లో ఐదు దశాబ్దాలుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదల గుడిసెలను రెవెన్యూ అధికారులు కూల్చడం అక్రమం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు మండిపడ్డారు. ప్రభుత్వ భూములు అని రికార్డుల్లో లేనప్పుడు అధికారులు గుడిసెలను ఎలా నేలమట్టం చేస్తారని ప్రశ్నించారు. అధికారులు, భూకబ్జాదారులు కుమ్మక్కై, రౌడీల్లా వ్యవహరిస్తూ కాలనీలలో ఉండే గుడిసెలనే టార్గెట్ చేస్తూ, పేదల బతుకులను రోడ్డుకీడుస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఈ.టి. నరసింహ, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. ఛాయాదేవి, బి. స్టాలిన్, కార్యవర్గసభ్యులు ఆర్. శంకర్ నాయక్ లతో కలిసి కూనంనేని సాంబశివరావు మంగళవారం హైదరాబాద్‌లోని సైదాబాద్ ఎస్‌బీహెచ్ కాలనీ, ఏ-వన్ కమ్యూనిటీ హాల్‌లో ఆశ్రయం పొందుతున్న కూల్చివేసిన గుడిసెవాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున దౌర్జన్యంగా గుడిసెలలోకి ప్రవేశించి మహిళలు, బాలింతలని చూడకుండా గెంటేసి గుడిసెలను అధికారులు కూల్చివేశారని బాధిత మహిళలు కన్నీరుపెట్టుకున్నారు. 50 ఏండ్లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నామని ఇప్పటివరకు ఈ భూమి తమదని ఎవరూ ప్రయివేటు వ్యక్తులు రాలేదని, కొందరు వ్యక్తులు అధికారుల అండతో ఇప్పుడు ఈ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని వారంతా వాపోయారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ పేదల గుడిసెలను కూల్చివేసి నిస్సహాయులుగా మార్చితే ఉరుకునేది లేదని హెచ్చరించారు.



గుడిసెలు కూల్చివేసిన స్థలంలోనే తిరిగి గుడిసెలు వేసుకోవాలని, బాధితులకు సీపీఐ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బాధితులకు ఇండ్ల పట్టాలు లేదా అక్కడే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఐ.ఎస్ సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గసభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, సమితి సభ్యులు ఎస్.ఏ. మన్నన్, అమీనా తదితరులు పాల్గొన్నారు.

'అరోరా'లో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రతి ఒక్కరూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భావజాలాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ ఐజయ్య అన్నారు. మంగళవారం పర్వతాపూర్‌లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ విభాగం, నెహ్రూ యువ కేంద్రం రంగారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ అమృత్ కాల యుగంలో జీవితం-వారసత్వం' అంశంపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల హ్యుమనిటీస్ అండ్ అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ అజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఇంగ్లిష్ ప్రొఫెసర్ డాక్టర్ పూనమ్ మినోచ, అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలి: రాంరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అర్హులందరూ రాష్ట్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి వ్యక్తికి చేరవేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, డివిజన్ల అధ్యక్షులు, పార్టీ పెద్దలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



నవతెలంగాణ-మీర్‌పేట్

భారతదేశ న్యాయ వ్యవస్థ చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ.శ్రీదేవి అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయవ్యవస్థ, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా శ్రద్ధగా చదువుకోవాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి న్యాయవ్యవస్థ, భారత దేశ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నల్సా-2016, పోక్సో, డ్రగ్స్, ఉచిత న్యాయసహాయం, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సైదులు, పారాలీగల్ వాలంటర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్న సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిపై చర్యలు తీసుకోవాలని ఆర్కేపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ మదన్ మోహన్‌కి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, సాజిద్, వెంకటేశ్ గౌడ్, జగన్, మహిళా అధ్యక్షులు ఉర్మిల రెడ్డి, మారం సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు. -నవతెలంగాణ, సరూర్‌నగర్

వాహనాల నెంబర్ ప్లేట్లపై స్పెషల్ డ్రైవ్

- ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-హయత్‌నగర్

రాచకొండలో ఉన్న మూడు జోన్‌ల పరిధిలో వాహనాల నెంబర్ ప్లేట్లపై స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్‌లోని ట్రాఫిక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులు చలాన్‌లు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్‌లు టాంపరింగ్ చేస్తుండటం వల్ల ప్రమాదాలు, దొంగతనాలు, నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ఈనెల 2 నుంచి 9 వరకు చేపట్టిన డ్రైవ్‌లో నంబర్ ప్లేట్లపై 2,925 కేసులు నమోదయ్యాయని చెప్పారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై 27,467 కేసులు, 509 పిటీ, సెల్‌ఫోన్ డ్రైవింగ్ 87, ట్రిపుల్ రైడింగ్ 441, 644 డ్రంక్ అండ్ డ్రైవ్



కేసులు, అందులో 26 మందికి జైల్ శిక్ష, జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఉప్పల్, ఎల్‌బీ నగర్ ప్రాంతంలో ఉన్న పెద్ద పెద్ద హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్, హోటల్స్, వైన్స్ షాప్స్, బార్ షాపులకు నోటీసులు అందజేశామని, మళ్లీ ధిక్కరిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఎల్బీ నగర్, భువనగిరి, మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీలు అంజయ్య, సైదులు, శ్రీనివాస్ రావు, ఇన్‌స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, మహేష్, పార్థసారథి, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

మహిళలకు పట్టుదల ముఖ్యం

- జయచంద్రరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కమలా సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

మహిళలకు పట్టుదల ముఖ్యమని, అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జయ చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కమల సుధీర్ రెడ్డి సూచించారు. వనస్థలిపురం డివిజన్ ప్రశాంతినగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ముగ్గులు పోటీల్లో గెలుపొందిన వారికి మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్‌తో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్‌నగర్ కాలనీలోని మహిళా మండలి కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షులు బి.లక్ష్మి రెడ్డి, ఉపాధ్యక్షురాలు బి. సుకృత, కార్యదర్శి జె.వాణి, జాయింట్ సెక్రెటరీ ఎల్.చంద్రకుమారి, కోశాధికారి పి.అరుణకుమారి, కార్యవర్గ సభ్యులు బి.అరుణ, ఎస్.రజిని, వై.రాజకుమారి, టీవీ జయలక్ష్మి, బి.మధుమతి, ఎం.వాణి పాల్గొన్నారు.

లైంగికదాడికి యత్నించిన నిందితులు

- రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన నిందితునికి ఎల్బీనగర్ కోర్టు ఐదేండ్ల జైలు శిక్ష విధించింది. మంగళవారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపిన వివరాల మేరకు 2017లో ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ప్రసాద్ పక్కవీధిలో నివాసముంటున్న ఓ కుటుంబంపై కన్నేశాడు. వారికి ముగ్గురు పిల్లలుండగా.. జూన్ 3న 8ఏండ్ల చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటోంది. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న ప్రసాద్ ఆ అమ్మాయిని మాయమాటలతో పక్కవీధిలోకి తీసుకెళ్లి లైంగికదాడికి యత్నించాడు. చిన్నారి కేకలు వేయడంతో భయాందోళనకు గురైన నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. చిన్నారి కుటుంసభ్యుల ఫిర్యాదుతో ఎల్బీనగర్ పోలీసుల కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్ఐ డి.నాగరాజు అన్ని కోణాల్లో విచారించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అన్ని కోణాల్లో విచారించిన న్యాయమూర్తి నిందితుడికి ఐదేండ్ల శిక్షతోపాటు, రూ. 20వేల జరిమానా విధించారు.

గృహిణిపై లైంగిక దాడికి యత్నించిన నిందితుడికి కోర్టు మూడేండ్ల జైలు శిక్ష విధించింది. మంగళవారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపిన వివరాల మేరకు రామన్నపేట మండలం, సిరిపురం గ్రామానికి చెందిన బి.కందయ్య అదే గ్రామానికి చెందిన ఓ గృహిణిపై కన్నేశాడు. గృహిణితో చనువు పెంచుకున్న నిందితుడు తాను చెప్పినట్టు వినాలంటూ వేధింపులకు గురిచేశాడు. ఇదిలావుండగా జూన్ 6, 2015లో ఇంట్లో ఎవరులేని సమయంలో గృహిణి ఇంట్లోకి చొరబడి లైంగికదాడికి యత్నించాడు. బాధితురాలు తప్పించుకోవడంతో ఆమె భర్తను చంపేస్తానని బెదిరించాడు. భయాందోళనకు గురైన బాధితురాలు విషయాన్ని భర్త దృష్టికి తీసుకెళ్లింది. బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన ఎస్ఐ (ప్రస్తుతం సూర్యపేట్ టూటౌన్ ఇన్‌స్పెక్టర్) జీ.రాజశేఖర్ నిందితుడిని అరెస్టు చేశారు. సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో నిందితుడికి న్యాయమూర్తి మూడేండ్ల జైలు శిక్షతోపాటు రూ.2 వేలు జరిమానా విధించారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా..? ఇల్లు జాగ్రత్త

- తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు

నవతెలంగాణ-మీర్‌పేట్



సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ఇంటిల్లిపాది సొంత ఊర్లకు పయనం అవుతుంటారు. ఇదే అదునుగా దొంగలు ఇండ్లను దోచేస్తుంటారు. ఊర్లకు తొందరగా వెళ్లేందుకు ఆడవిడిగా ఇంట్లోని విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, డబ్బులు జాగ్రత్తగా పెట్టుకోకుండా..బీరువాలకు, లాకర్స్‌కు తాళం వేయకుండా వెళ్తుంటారు. ఇదే అదునుగా భావించి దొంగలు రెచ్చిపోయి ఇళ్ల గుల్ల చేస్తారు. అందుకే ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు మీర్‌పేట్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి సూచిస్తున్నారు. ప్రజలను అవేర్నెస్ చేయడం కోసం వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగకు వెళ్లే ప్రజలకు దొంగతనాల నివారణకు ఇన్‌స్పెక్టర్ ప్రజలకు పలు సూచనలు చేశారు.

-ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు, బంగారం ఆభరణాలు పెట్టకండి. వాటిని బ్యాంకు లాకర్‌లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం.

-బీరువా తాళం చెవులు బీరువాపైన కానీ, బీరువాలోని బట్టల కింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దు. అలాగే విలువైన వాహనాల తాళం చెవిలు కూడా వెంట తీసుకుని వెళ్తే మంచిది.

-ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్లం పెట్టకండి.

-ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి.

-పేపర్ బాయ్, పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పండి.

-మీరు ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి.

-బయట గేటుకు లోపల నుంచి తాళం వేయండి. మీ ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచండి.

-ఊరికి వెళ్లి న తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలి.

-బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త. వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది.

-మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది. భద్రత ఎక్కువగా ఉంటుంది.

-ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని, వాటిని మీ మొబైల్‌కి అనుసంధానం చేస్తే, మొబైల్ ఫోన్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలను ఏపాటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది.

- ఇంటి సమీపంలో కానీ, మీ కాలనీలో కాని ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, రాచకొండ పోలీస్ కంట్రోల్ రూమ్ 9494721100కు లేదా వాట్సాప్ నెంబర్ 9490617111కు డయల్ చేయాలి.

-మరింత సమాచారం కోసం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ నెంబర్: 8333993351,ఎం మహేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సెల్ నెంబర్: 9490617342,ఆర్. సైదులు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సెల్ నెంబర్: 9491030081 సంప్రదించవచ్చు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

యువతి అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌కు చెందిన ఇల్లిందుల సుధీర్ కుటుంబ సభ్యులు గత కొన్ని నెలలుగా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా వరుసకు పిన్నికూతురైన ఇల్లిందుల రేష్మ (23) వీరి వద్ద గత ఐదు నెలలుగా ఉంటు ప్రైవేటు జాబ్ చేస్తుంది. ఈనెల 8న ఉదయం తన స్నేహితురాలు దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటి నుంచి రాక పోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో బంధువులు, స్నేహితుల వద్ద ఎంత వెతికినా ఫలితం పోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బెల్ట్ షాపులు తొలగించాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలో యదేచ్చగా, అక్రమంగా కొనసాగుతున్న బెల్టు షాపులను తొలగించాలని కోరుతూ మంగళవారం ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ అమ్మగారి శైలజ విజయానందారెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, శ్రీరంగవరం సర్పంచ్ విజయానందరెడ్డిలు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జాయింట్ కలెక్టర్ నర్సింహారెడ్డిలకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎంపీటీసీ కటిక ప్రకాష్ ఉన్నారు.

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

- ఈనెల 18 నుంచి జూన్ 30 వరకు కంటి వెలుగు కార్యక్రమం
- విలేకరుల సమావేశంలో మంత్రి తలసాని



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈనెల 18 నుండి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించే కంటి వెలుగు-2 కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, హోంమంత్రి మహమూద్‌అలీ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీతో కలిసి హైదరాబాద్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రజల పక్షాన ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కోసం రూ.250 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. కార్యక్రమం నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 827 బృందాలను ఏర్పాటు చేయగా, ఇప్పుడు 1500 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి ప్రత్యేకంగా వాహనాలను కూడా సిద్ధం చేసినట్టు వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 91 వార్డులలో 115 శిబిరాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో శిభిరాల ఏర్పాటు కోసం కమిటీ హాల్స్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు, ఇతర ప్రభుత్వ భవనాలు, మున్సిపల్ గ్రౌండ్‌లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. శిబిరాల వద్ద సరైన ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వృద్ధులను కూడా దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. 100 పని దినాలపాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరాలు పనిచేస్తాయన్నారు. ప్రతీ టీంలో ఒక డాక్టర్, ఒక కంటి వైద్యుడు, ఒక ఫార్మసిస్ట్, ఆశా వర్కర్‌లతో కలిపి 10 మంది వరకు ఉంటారని తెలిపారు. ఇది ఎంతో గొప్ప కార్యక్రమం అని, గిన్నీస్ బుక్‌లో నమోదయ్యే విధంగా విజయవంతం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మొదటి విడతలో 1.54 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల మందికి కండ్లద్దాలు అందజేసినట్టు పేర్కొన్నారు. ఈసారి కోటిన్నర మందికి పరీక్షలు చేసి 55లక్షల మందికి అద్దాలు ఇవ్వాలని నిర్ణయించిట్టు తెలిపారు. కంటి ఆపరేషన్‌లు అవసరమైన వారికి సరోజినీదేవి, ఎల్వీప్రసాద్ హాస్పిటల్స్‌కు మాత్రమే కాకుండా లయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్ ఇతర స్వచ్చంద సంస్థలకు చెందిన హాస్పిటల్స్‌లో సేవలను వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే విజయవంతంగా నిర్వహించబడతాయని అన్నారు. మీమీ పరిధిలో ఉన్న కార్పొరేటర్‌లు, కాలనీలు, బస్తీల కమిటీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని జీహెచ్ఎంసీ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రయివేట్ హాస్పిటల్స్‌లో కంటి పరీక్ష కోసం 300 నుంచి 500 రూపాయల వరకు ఫీజుగా వసూలు చేస్తారని, ఆపరేషన్ కోసం వేల రూపాయలు ఖర్చవుతుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ఎంతో గొప్ప కార్యక్రమం అని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఒక వరం లాంటిదని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రశంసించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతేశ్రీలత, ఎమ్మెల్సీలు ప్రభాకర్‌రావు, సురభివాణిదేవి, స్టీఫెన్‌సన్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలేరువెంకటేష్, ముఠాగోపాల్, సాయన్న, రాజాసింగ్, కౌసర్ మొహినోద్దిన్, కార్పొరేషన్ చైర్మెన్‌లు రావుల శ్రీధర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జెలనగేష్, నగర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రసన్న, కలెక్టర్ అమోయ్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, అడిషనల్ కమిషనర్ సంతోష్, హెల్త్ అడిషనల్ డైరెక్టర్ పద్మజ, హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌లు, డిప్యూటీ కమిషనర్‌లు, హెల్త్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను ఎత్తివేయాలి

సీఐటీయూ జోన్ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఐటీయూ జాతీయ మహాసభలు 18, 19, 20, 21 జనవరి 2023 బెంగళూరులో జరుగుతున్న నేపథ్యంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా సీఐటీయూ జెండా అవిష్కరణలు విస్తృతంగా చేయాలని జాతీయ కమిటీ పిలుపు మేరకు చిలకలగూడ గాంధీ విగ్రహం దగ్గర సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్ సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ బెంగుళూరులో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల్లో కార్మిక చట్టాల ఉల్లంఘన, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి లేబర్ కోడ్‌లు, కనీస వేతన చట్టం అమలు చేయాలని, అనేక అంశాలపైన చర్చించి తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మికులని అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం 44 చట్టాలను గురించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చి కార్మికులకు పనిగంటలుగా పెంచే విధంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. కార్మిక హక్కులు సాధించుకోవడం కోసం ఐక్యంగా బీజేపీ ప్రభుత్వం ఎత్తుగడలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ నాయకులు మధు, ఎల్లస్వామి నర్సింగరావు, సురేష్, అజీభాయి, సోమయ్య, అంజనేయులు, వెంకటేష్, నరేందర్, పాషా పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో చాయిస్ ప్రశ్నలు పెంచాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలని, అదేవిధంగా ఒకరోజు తప్పించి ఒక రోజు పరీక్షలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో విద్యా శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల్లో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసే విధంగా టెన్త్ పేపర్లో 30 శాతం ఛాయిస్ ప్రశ్నలు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న పదవ తరగతి పరీక్షలలో పేపర్లను తగ్గించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ఆబ్జెక్టివ్ ప్రశ్నలు రెండు మార్కులు, మూడు మార్కులు ప్రశ్నలకు ఎలాంటి ఛాయిస్ ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. వ్యాసరూప ప్రశ్నలు ఇచ్చిన సమయంలో అన్నీ రాయాలని పెట్టారని, ఈ పద్ధతి వల్ల సిలబస్ మొత్తం ఒకే పేపర్లో రాయడం సమయం సరిపోదని, ఇలా చేయడంవల్ల విద్యార్థులు పరీక్ష అంటే కఠినంగా ఉంటుందని ఒత్తిడికి గురయ్యే పరిస్థితి కూడా ఉందన్నారు. పదో తరగతి పరీక్షలో ప్రతీరోజు పరీక్షలు ఉన్నాయని, ప్రతీరోజు ఉండడం వల్ల విద్యార్థులు ఒత్తిడికి లోనవుతారని, ఈ షెడ్యూల్లో మార్చి ఒకరోజు తప్పించి ఒక రోజు పరీక్షలు నిర్వహించే విధంగా అధికారులు ఆలోచించి కొత్త షెడ్యూల్‌ను విడుదల చేయాలని, అదేవిధంగా టెన్త్ క్లాస్ పరీక్షల దృష్ట్యా ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రి, కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం మేడ్చల్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి మున్సిపల్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కలిసిన వారిలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షఫీఉల్లాఖాన్, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, వీరమల్ల మానస శ్రావణ్ కుమార్ గుప్తా, జాకట దేవరాజ్, తుడుం గణేష్, సముద్రం సాయి కుమార్, బత్తుల శివకుమార్ యాదవ్, పానుగంటి సుహాసిని, బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, జంగా హరికృష్ణ యాదవ్, నడికొప్పు ఉమా నాగరాజు ముదిరాజ్, సాటే మాధవి నరేందర్ వంజరి, ఆప్షన్ సభ్యులు ఆర్.గీత, మహమ్మద్ మహబూబ్ ఆలీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అత్వెల్లి సందీప్‌గౌడ్, నారెడ్డి రవీందర్ రెడ్డి, బత్తుల మధుకర్ యాదవ్, సాటే నరేందర్ వంజరి, నడికొప్పు నాగరాజు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

'చిరువ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చిరు వ్యాపారుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. ఈ మేరకు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వండర్స్ ఆఫ్ ఇండియా సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేని ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరువ్యాపారుల జీవనోపాధి మరియు క్రమబద్దీకరణ చట్టం-2014 ప్రకారం వెండింగ్ జోన్ మరియు వెండింగ్ సర్టిఫికెట్లు వండర్స్‌కు అందించేలా కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఐడిపిఎల్ జంక్షన్ అభివృద్ధిలో భాగంగా 90 నుంచి 100 మంది వెండర్స్‌ని తొలగించడంతో జీవన ఉపాధి కోల్పోయామని జంక్షన్‌లో బస్ స్టాప్ వెనుక మార్కింగ్ వేసి స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ మరియు స్ట్రీట్ వెండర్స్‌ను వెండింగ్ జోన్ చేసి జీహెచ్ఎంసి ద్వారా వెండర్స్‌కి సర్టిఫికెట్లు అందజేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. దాంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. స్ట్రీట్ వెండర్స్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రంగ శాలివన్, జనరల్ సెక్రెటరీ అలివేలు మంగ, ఈసీ నెంబర్ పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దుండిగల్

మన తెలంగాణ యాజమాన్యం రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ ముదిరాజ్, నందిగామ ముదిరాజ్‌తో కలిసి మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాసాని యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ టీటీడీపి నాయకులు రాము, నాగేష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి నృత్యంలో లక్ష్మీదుర్గ అద్భుత ప్రతిభ

ప్రముఖులతో మెమెంటో అందజేత



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏడీఎస్ ఛానల్ అధ్యక్షులు జన్ను రాజు ఆధ్వర్యంలో నగరంలోని రవీంద్రభారతిలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉమెన్ ఐకాన్ సాంస్కృతిక ప్రదర్శనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన జి.లక్ష్మీదుర్గ కుత్బుల్లాపూర్ బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. కూచిపూడి నృత్య విభాగంలో నిర్వహించిన ప్రదర్శనలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించింది. ఈ మేరకు ప్రముఖ సామాజికవేత్త కొత్త కృష్ణవేణి శ్రీనివాస్, వికలాంగుల సంఘం చైర్మెన్ వాసుదేవరెడ్డి, క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ సీతారెడ్డి, ఎస్సై శ్రీలత, ప్రపంచ హ్యూమన్ రైట్స్ సంఘం ప్రతినిధి వి.వెంకటేష్, మహబూబ్‌నగర్ జిల్లా చైర్మెన్ జి.సతీష్, సంఘ సేవకులు చిన్నయ్య చేతుల మీదుగా విజేతగా నిలిచిన జి.లక్ష్మీ దుర్గను మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతి, వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మీద చెత్త వేయకుండా అవగాహన కల్పించాలి

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ సిక్కుల బస్తీ వద్ద ఉన్న వెటర్నరీ హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసేందుకు, జీహెచ్ఎంసీ మరియు రాంకీ గ్రూప్ వారు నిర్వహించిన మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను రోడ్ల మీద వేయకుండా కాలనీ నాయకులు ప్రజలలో అవగాహన వచ్చేలా ప్రయత్నించాలని అన్నారు. వారి ఇండ్లతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటామని, చెత్తను వీధుల్లోనూ కాలువలోను కాకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, రాములుగౌడ్, మౌలానా, యాదగిరి, దుర్గేష్, మోజెస్, దేవేందర్, కటికరవి, సాయిగౌడ్, సంపత్, బాలరాజు, జోనల్ హెడ్ రామకృష్ణారెడ్డి, సర్కిల్ ఇన్‌చార్జ్ సంతోష్, ఎస్.ఆర్.పి సత్యనారాయణ, డబ్ల్యూ.ఎఫ్.ఎ సుధాకర్ రెడ్డి, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కాప్రా

సంక్రాంతి సంబరాల్లో భాగంగా కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగోలీ ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. గెలుపొందిన మహిళలకు బహుమతులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావుతో పాటు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, భాస్కర్‌రెడ్డిలు అందజేశారు. ప్రథమ బహుమతి నాగదుర్గా, శిరీష, ద్వితీయ బహుమతి జ్యోతి, తతీయ బహుమతి హేమ గెలుచుకున్నారు. మణి ప్రభ, రాధ, కల్పన, రమాదేవి, సుజనా, వనజా కాలనీ నేతలు ఠాగూర్, ప్రభాకర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, క్రిష్ణా రెడ్డి, సుబ్బారావు మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేయించినందుకు కార్పొరేటర్‌కు సన్మానం



నవతెలంగాణ-కాప్రా

చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న న్యూ రాఘవేంద్రనగర్ ఉప్పలయ్య రోడ్డును సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో కొత్త సిమెంట్ రోడ్డు వేయించినందుకు కాలనీవాసులు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్‌కు కతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, మదన్‌చారి, చక్రపాణి, ప్రభాకర్, తుల్జాబాయ్, అమరేందర్, విజయలక్ష్మి, స్వరూప, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో చరిత్ర సృష్టించిన రాష్ట్ర ప్రభుత్వం

- 18 నుంచి కంటి వెలుగు
- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- కంటి వెలుగుపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి చరిత్ర సష్టించిందని ప్రజలకు ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం పని చేస్తూ వారి బాగోగులకై పరితపిస్తున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమంపై జెడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కలెక్టర్ హరీశ్, సంబంధిత శాఖల అధికారులతో కంటి వెలుగు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ రూ. 250 కోట్లతో కంటి వెలుగు నిర్వహించడం జరుగుతుందని.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేసి రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. ఈ విషయంలో అధికా రులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉంటే అది తప్పకుండా సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా శిబిరాలు ఏర్పాటు చేసిన చోట్లలో పరీక్షలు నిర్వహించడంతో పాటు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ప్రజల ఇండ్ల వద్దకే వైద్యులు, సిబ్బంది వస్తారని తెలిపారు. కంటి పరీక్షలు ప్రయివేటు ఆస్పత్రుల్లో చూపించుకోలేని వద్దులు, వయస్సు పైబడిన వారికి, ఆర్థిక స్తోమత లేని వారికి ఇది వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగుపై విస్తత ప్రచారం కల్పించాలని, ప్రజలకు పూర్తి స్థాయిల తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అవసర మైన చోట్ల శిబిరాల (క్యాంపు)ల సంఖ్యను పెంచాలని సూచిం చారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మెన్ మాట్లాడుతూ.. ఎంపీడీవోలు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్ర మం విజయవంతమయ్యేలా చూడాలన్నారు. దీనికి సంబంధించి ఆయా మండలాల మండల పరిషత్ అభివద్ధి అధికారులు (ఎంపీడీవోలు) ముందస్తుగా ఒక కార్యాచరణ రూపొందిం చుకోవాలని పంచాయతీ కార్యదర్శులు వారి గ్రామాల్లో ప్రజలకు తెలియజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు శిబిరాలు నిర్వహించే గ్రామాల వివరాలను ముందస్తుగా ప్రజలకు తెలిసేలా చూడాలని వివరించారు.

కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావే శాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా కంటివెలుగుకు సంబంధించి 27,51,810 మందిని గుర్తించామని వారిందరికి కంటి పరీక్షలు నిర్వహిచడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి జిల్లాలో 480 లొకేషన్లలో 79 బందాలను (టీమ్స్) ఏర్పాటు చేసినట్టు వివరించారు. కంటి వెలుగుకు సంబం ధించి ముందస్తు ప్రణాళికను తయారు చేసి ఎక్కడ శిబిరాన్ని నిర్వహిస్తున్నారనే సమాచారాన్ని ఒకరోజు ముందుగానే ప్రజలకు తెలిసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కంటి వెలుగుకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేసినారు కార్యక్రమానికి ముందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కంటి వెలుగు కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దయాకర్ రెడ్డి, జిల్లాలోని మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొ రేటర్లు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా... జర భద్రం

- ఇన్‌స్పెక్టర్ కె. చంద్రశేఖర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రజలు ఊరెళ్తుంటే జర భద్రంగా ఉండాలని జవహర్ నగర్ ఇన్‌స్పెక్టర్ కె. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆటోలతో వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఊరికి వెళ్లే సందర్భంలో అనుమానస్పద వాహనాల్లో ప్రయాణించవద్దని, దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్లను సంబంధిత పోలీస స్టేషన్ అధికారులకు తెలపాలన్నారు. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వస్తే వారి వివరాలు తెలుసుకొని నమో దు చేసుకోవడం మంచిదని, అనుమానితులు కనిపిస్తే వెం టనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ఇంట్లోని బంగారు నగలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచు కోవడం ఉత్తమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు నాగరాజు, మోహన్, రాంబాబు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

పేదలు ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్య చికిత్సలు చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని.. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాంగోపాల్ పేట డివిజన్ కలాసిగూడకు చెందిన రవి కుమార్ గత కొంత కాలంగా అనేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స పొందలేక ఆర్థిక సహాయం కోసం మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ సహకారంతో మంత్రిని అతను ఆశ్రయించాడు. ఈ మేరకు మంత్రి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు కాగా, మంజూరు పత్రాన్ని రవి కుమార్ కుమారుడు అవినాష్‌కు మంత్రి మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధి భవానినగర్ కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సోమవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా బాక్స్ డ్రైన్‌లో మంచి నీటి పైపులైన్ అడ్డుగా జాయింట్ ఉన్న నేపథ్యంలో అట్టి సమస్యకు పరిష్కారంగా పైపు లైన్ జాయింట్ లేకుండా నూతన పైపు లైను వేయాలని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులను, వాటర్ వర్క్స్ అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, వాటర్ వర్క్స్ అధికారి సందీప్ స్థానిక కేఎల్ రెడ్డి నగర్ కాలనీ వాసులు మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మనిక్ రెడ్డి, బాబు భాయ్, తండా వాసుగౌడ్, పీఆర్ ప్రవీణ్, చిగుళ్ల మల్లేష్, భూమండ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మల్కాజిగిరి జోన్ ఇన్‌చార్జి తల్లి కన్నుమూత

- సంతాపం వ్యక్తం చేసిన సీజీఎం, ఎడిటర్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నవతెలంగాణ పత్రిక మల్కాజిగిరి జోన్ ఏడీవీటీ ఇన్‌చార్జి ఎండీ జహంగీర్ తల్లి గాజుల మహబూబ్ (90) మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో మౌలాలిలోని వారి స్వగృహంలో కన్ను మూశారు. వారి మృతదేహాన్ని నవతెలంగాణ హైదరాబాద్ రీజియన్ జనరల్ మేనేజర్ లింగారెడ్డి, హెచ్‌ఆర్ జీఎం నరేందర్ రెడ్డి, సిబ్బంది డి.వెంకటేష్, శ్యామ్, టి.రవి, విలేకరులు సందర్శించి నివాళ్లర్పించారు. గాజుల మహబూబ్ మృతికి నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్, ఎడిటర్ సుధా భాస్కర్‌లు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆమె అంత్యక్రియలు జరుగుతాయని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

మహిళల భద్రత, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నివారణపై నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనరేట్‌లో సీపీ సి. వి ఆనంద్ మంగళవారం పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 2013 సంవత్సరానికి గాను యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. అలాగే పలు సలహాలు సూచనలను అధికారులకు సీపీ అందించారు. నవతెలంగాణ-సిటీబ్యూరో





సీఐటీయూ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

బెంగళూరులో జనవరి 18 నుండి 22 వరకు జరగబోయే సీఐటీయూ 17వ అఖిల భారత మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం మల్కాజిగిరి అడ్డా కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. బీసీ డబ్ల్యూ అడ్డా మల్కాజ్‌గిరి యూనియన్ అధ్యక్షులు తాటప్ప గారి చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు , మల్కాజిగిరి మండల కమిటీ కార్య దర్శి బంగారు నర్సింగ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్మిక చట్టాలను నీరుగారు వస్తున్నారన్నారు. అడ్డా కార్మికులందరికీ కనీసం ఏడాదికి 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం కేంద్ర ,రాష్ట్ర కార్మిక శాఖలు చిత్తశుద్ధిగా పనిచేయడం లేదన్నారు . కార్మికులందరికీ లేబర్ మరియు ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ జిల్లా నాయకులు కుర్ర యాదగిరి, ఎర్రోళ్ల సుమిత్ర, మూడవ కష్ణమ్మ, అడ్డా కార్మికులు నరసింహ, సాహెబన్న, వీరన్న చారి, భూమయ్య, గోపాల్ గౌడ్, సీతారాం నాయక్, బాలు నాయక్, పరుశురాం, సీతమ్మతో పాటు అడ్డా కార్మికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో

నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని హైదరాబాద్ విద్యాశాఖాధికారిణి(డీఈవో) ఆర్.రోహిణి మంగళవారం టీఎస్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, సూపరిటెండెంట్ జి.రాజ్‌కుమార్, ముజాహిద్ అలీ, రాకేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

IN THE COURT OF THE DISTRICT JUDGE AT KARIMNAGAR
O.P.No. 132 of 2021

Between:-
Yasmeen Begum and others. ...Petitioners.
And
Mohd Nayeem Khan and others. ...Respondents

To
R-2;- Takalapally Ranjeeth Rao, S/o. Venkat Rao, Age 45 years, R/o. H.No. 1- 5-579/64, Old Alwal, Hyderabad. (Owner of Car bearing No. TS-08-HE-7063 As per M.V.I. Report & Form 54.).

Whereas the above named Petitioners filed the above O.P. U/Sec. 166 (1) (c) of M.V. Act against you and others on account of the death of Shaik Yakub in a motor vehicle accident involving the Car bearing No. TS-08-HE-7063 belongs to you. That whereas the notices sent to you by the Court several times and by post are returned un- served. Hence substitute service is ordered against you.

Take Notice that the above Original Petition stands **posted to 20-1-2023** for your appearance and Counter if any, and in case your failure to appear by person or through an Advocate on the said date at **10.30 a.m**. before the Court mentioned above, the matter will be heard and determined in accordance with law.

//BY ORDER OF THE COURT//
Sd/-
(E. Dilleshwar Reddy)
Advocate, Karimnagar.

PUBLIC NOTICE / LOST DOCUMENT

The General Public hereby informed that my Client **AMPOLU SREEDEVI W/o S.V.PRASAD** Residing at lakdikapul, Hyderabad Telangana State, my client purchased the property her name vide **Original Sale Deed Doct No. 8338 / 2011 at SRO RANGA REDDY DIST.** The bag contain original document and other articles misplaced near Suvidha rest house on 23-04-2022 at lakidkpul Hyderabad. she searched all the surrounding area, but could not find. In spite of her best efforts my client unable to trace it and it is lost beyond recovery. Therefore if any-body found the Sale Deed Please handover the same at above mention address and pay a suitable reward

NAME: **V. MALLESHAMU** (Advocate)
Enrolment TS.No.1000/2002
Cell: 8125137409

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: AT NALGONDA
O.S. NO. 386 OF 2017

Between:
Madavarapu Sreedevi ...Plaintiff.
And
M/S LIC Housing Finance Limited and others

To
D.\-1. M/s LIC Housing Finance Limited. Office at 2nd Floor, No. 45/47, Bombay Life Guilcing, Veer Narsiman Road, Fort, Mumbai-400001, Rep. it Business Manager.
D-2. The Manager (O) LIC Housing Finance Limited. Back Office 201, 2nd Floor, South Block, Krishe Sapphire, Madhapur, Hyderabad-500081

Where as the above named plaintiff has instituted a suit against you and other seeking the relief of recovery of money, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material question relating to the suit on 18th day of January 2023 at 10-00 O clock in the per-noon before above court to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit. On your failure to appear the matter will hear and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Vootukuri Surender Reddy
Advocate, Nalgonda
cell: 9440102023

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT SECUNDERABAD
I.A. No. 261 OF 2022 IN
O.S.No. 513 of 2001

Between:
Daggula Sowmya & Anr ....Petitioners
AND
Smt. Anuradha & Others ....Respondents

NOTICE

To,
1. **Bogara Surender**, S/o. Late Narsimha, Aged 63 years, Occ: Business; R/o. Plot No. 07, Reddy Nagar, Senior Citizen Colony, Vampaguda, Street No. 6, Near Zee School lane, Kapra-500062 –**Respondent No. 13**
2. **Bogara Mahender**, S/o. Bogara Satyanarayana, Aged about 49 years, Occ: Business, R/o. Plot No. 501, Beside Panama Godowns, Prashant Nagar, Vanasthalipuram, R.R. District. – **Respondent No. 16**
3. **Bogara Devender**, S/o. Bogara Satyanarayana, Aged about 41 years, Occ:Business, R/o.Plot No. 501, Beside Panama Godowns, Prashant Nagar, Vanasthalipuram, R.R. District. –**Respondent No. 17**
4. **Vijaya Lakshmi**, W/o. Late Bogara Ravi Kumar @ Bogara Ravinder, Aged 58 years, Occ: Household; R/o. H.No. 1-3-121, Kalasiguda, Secunderabad - 500003. – **Respondent No. 18**
5. **Naveen Kumar**, S/o. Late Bogara Ravi Kumar @ Bogara Ravinder, Aged 35 years, Occ: Business; R/o. H.No. 1-3-121, Kalasiguda, Secunderabad - 500003 – **Respondent No. 19**
6. **Vamshi**, S/o. Late Bogara Ravi Kumar @ Bogara Ravinder, Aged 32 years, Occ: Business; R/o. H.No. 1-3-121, Kalasiguda, Secunderabad - 500003 – **Respondent No. 20**
7. **Sandhya Rani**, D/o. Late Bogara Ravi Kumar @ Bogara Ravinder, Aged 38 years, Occ: Household; R/o. H.No. 1-3-121, Kalasiguda, Secunderabad - 500003 – **Respondent No. 21**
8. **Sangeetha**, D/o. Late Bogara Ravi Kumar @ Bogara Ravinder, Aged 36 years, Occ: Household; R/o. H.No. 1-3-121, Kalasiguda, Secunderabad - 500003 – **Respondent No. 22**
9. **Malathi**, D/o. Late Bogara Ravi Kumar @ Bogara Ravinder, Aged 33 years, Occ: Household; R/o. H.No. 1-3-121, Kalasiguda, Secunderabad - 500003 – **Respondent No. 23**

Please take notice that the Petitioners have filed an implead petition in O.S. No. 513 of 2001 against the Respondents / Plaintiffs and Defendants, seeking to implead themselves in the above suit. The case is posted on **30.01.2023** for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble Court om **30.01.2023** at 10:30 AM, either in person or through advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

///BY THE ORDER OF THE HON'BLE COURT///
Mr. Deepesh Bahadur,
Mr. Mohammed Asif, Advocates
Office at : H.No. 2-2-1109/BK/LIG/28 & 29, Bathkammakunta, Bagh Amberpet, Hyderabad – 500013. **Ph. 9573227757**

IN THE COURT OF THE HON'BL XIX ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT:AT: SECUNDERABAD
I.A. NO. 514 OF 2022
IN
O.S. No. 156 OF 2022

BETWEEN:
1.Sri Damaraju Venkatramana @ D.V. RRamana,S/o. Late Sri D.Satyanarayana Murthy and Late Smt. D. Subbaalshmi, Aged about 68 years,Occ. Charted accountant,OCC. F.C.A.
2.Smt. Damaraju SubbaLakshmi,W/O. Late Sri Damaraju Hanumantha Rao,Aged about;72 Years Occ: House wife,
3.Sri. Damaraju Kalyan Ramchander,S/O. Late Sri Damaraju Hanumantha Rao ,And Smt.Damaraju SubbaLakshmi,Aged about 44 Years,Occ: Banker
4.Smt.Ajjaraju Padampriya,W/O. A. Gopala Balanand D/o. Sri Damaraju Hanumantha Rao,and Damaraju Subba Lakshmi Aged about. 42Years , Occ. Housewife, Rep. by the G.P.A.Plaintiff no.1
5.Smt. Y. Tara,W/o. Damaraju Uday bhasker,Aged about:62 Years Occ: Housewife
6. Sri Damaraju Sunder Lalith,S/O. Damaraju Udaibhasker and Smt. Y. Tara Aged about:34 Years Occ: Software Pro, Rep. by the G.P.A.Plaintiff no.1
7.Smt. Damaraju Komal Chaya,W/o. K. Samrat Krishna Bharadwaj, D/o. Damaraju Udaibhaskara and Y. Tara,Aged about:30 Years, Occ: Software Rep. by the G.P.A.Plaintiff no.1
All are the residents of :1-1-151, Sairam Towers,Alexander Road, Secunderabad-500003, Hyderabad, T.S. ...Plaintiff/s
AND
1. State Bank of India,Rep. by its Branch Manager 3-9-121/A Creative Kamal Complex opp,Radhika colony, west Marredpally, Secunderabad,Pin Code: 500001,T.S.
2.U.C.O. Bank,Rep.by its Branch Manager # 9/1/38, YMCA Complex Sardar Patel Road,Branch Office: Sarojini Devi Road Secunderabad,Pin Code:500003, Hyderabad,T.S.
3.Union Bank of India,Rep.by Its Branch Managaer (Andhra bank) First Floor,Bungalow No.109, New No.1-7-252 to 254,Oxford Secunderabad Club Branch,Secunderabad,Pin Code :500003,T.S.
4.M/S. Chettind Cement Corp Limited, Rep by its Company Secretary Regustresr office Rani Seethai Hall V Floor No. 603 Anna Salai Chennai -600006.T.N.
4.MRO Shamshabad,MRO Office Road, Shamshabad,Rangareddy - 501218, Near Gowtham Degree College,Pin Code. T.S
5.All Concerned...... ... Defendant/s

Please take notice that the above suit filed by the plaintiffs to declare them as surviving legal heirs of (1) Late D. P. Vasundhara (2) Smt. P. Seethamahalakshmi (3) Late Damaraju P.Indira (4) Late Damaraju U.S.S Kumar in the following manner with respect of movable and immovable properties

1. To Declaring the plaintiff no.1 joined by plaintiff no. 2 to 7 as the surviving legal heirs of (1) Late D. P. Vasundhara died on 17.01.2019 and (2) Smt. P.Seethama halakshmi died on 03-05-1982 on here which is in terms of the testament testified on 19-11-2018 via document no.98/III/2018 by D. P. Vasundhara and BY P.Seethamahalakshmi VIA DOCUMENT NO. 69/III/1977 both executed during their life time in respect of Movable properties i.e., Cash Rs. 678,816-74, Gold 127.6 Grams in the Locker of Union Bank of India and Chettinadu "Shares.
2. To Declaring the plaintiff no.1 as only the surviving legal heir of her unmarried elder sister (1) Late Damaraju P. Indira, who died on 11.10.2016 in respect to the 2/3 shares of immovable property i.e., Survey no.127-Part, Plot No.63, Admeasuring 200 Sq.Yards at Shamshabad. And contents of locker with UCO bank, and also His brother i.e. Late Damaraju U.S.S Kumar who died on 12.12.2020 without marriage succeeding to the movable property in respect of the schedule properties Motor car i.e., BRIO TS 10EK 3003, Cash Rs. Rs.31,173-15. and the same is posted to Dt. 02-02-2023for appearance before XIX ADDL. SENIOR CIVIL JUDGE, SECUNDERABAD, if any person having any claim kindly appear an advocate in the above said court at 10.30 A.M on the above said date, as otherwise the matter will be decided accordingly

(BY ORDER OF THE COURT)
Sunil Kumar Jha (16591), B.A, B.I.T, P.G (cyber law &cybercrime), LL.M High court Advocate of Telangana state, Hyderabad, India.High court
Advocate of Andhra Pradesh,India
High court Advocate of Delhi, India.
Member of International Human Rights.
Member of crime control Council of India
Chamber no. 408, 4th floor
Navketan complex, Sarojini Devi Road, Secunderabad – 500 003
Mobile & what's app No.: 9059901186

IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT LB NAGAR
O.S. No. 1441 oF 2022

BETWEEN:
Smt. D. Janabai & others ....Plaintiffs
AND
The Thasildhar & another ...Defendants
TO
All Concern
DefendantNo.2

NOTICE

The Plaintiffs filed the above Suit against you and Defendant No. 1 to declare them as Legal heirs of deceased D. Shanker @ Donken Shanker before the above Honourable Court and the said case is posted to 30/01/2023. If any person/s have objections or claims, he/she/they may appear before the above Honourable Court on 30/01/2023 at 10.30 AM before the above Honourable Court either in person or through your advocate, otherwise, the matter will be decided in your absence

//BY ORDER OF THE COURT//
P.SAI PRASAD RAO
ADVOCATE
Plot No.45, Road No.1, Agriculture Colony, Hasthinapuram, Hyd.
Counsel for the Plaintiffs
Ph:9848633990

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XI ADDL CHIEF JUDGE : CITY CIVIL COURT: AT: HYDERABAD
OP.NO. 265 OF 2018

Between:
Chamarthi Eswaramma and others ..... Petitioners
And
Nalapalli Abhishek and another ....Respondents

To,
1. Nalapalli Abhishek S/o Pandarinath Aged Major, Occ: Business/ Owner of Motor cycle bearing No. TS 08 HTR 5128 R/o Block no. 21/14, Ahmedguda, Rajeev Gruhakalpa, Bandlaguda , Keesara (M),Medchal District R.1

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble Court for grant of compensation in favor of the petitioner. The Hon'be Court posted the above case on 02/02/2023 at 10:30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence

(BY ORDER OF COURT)
M/s. P. CHANDRA MOULI,
SMT. ARUNDATHI
Advocates,
H.NO. 8-1-58/5, BANGARU ENCLAVE, JYOTHINAGAR, KARMANGHAT, HYDERABAD

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
IN
O.S. No. 940 OF 2022

BETWEEN: -
Sreerama Venkata Vinod Kumar --- Plaintiff /Petitioner
AND
M. Madusudhan --- Defendant / Responent

To
The Thasildhar,Keesara ,Medchal-Malkajgiri Dist.--- Defendant / Respondent

Please take notice that the Plaintiff and others had filed suit for Declaration of legal heirs of Late. Sreerama Saroja to succeed Suit schedule property.If anyone of you got any objection for grant of the relief in favour of the Plaintiffs, they may appear in person or through an advocate before the above mentioned court on 08-02-2023 at 10.30 am, otherwise the matter will be heard and decided in your absence as per the Rules.

// By Order of Court//
Sd/-
Y.SUSHANTH
ADVOCATE
H.No.5-25, Road No.3,Durgaiah Nagar Colony,Dammaiguda Road, Nagaram , Hyderabad – 053,Cell: 9849373312

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT'CUM X ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO. 1452 OF 2019

Between:-
S. Srinu @P Sinu .....Petitioners
And
M/s Moosani Marketing and others ....Respondents

To,
Mohd Akram Ali S/o Mohd Munwar Ali Aged about: 37 years, Occ: Driver of Eicher Vehicle bearing No. TS 13 UB 3864.R/o H.No. 16-2-704/3/1, Malakpet Hyderabad - 500038 R.3

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble Court for grant of compensation in favor of the petitioner. The Hon'be Court posted the above case. on 24/01/2023 at 10:30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence

(BY ORDER OF COURT)
M/s. P. CHANDRA MOULI
SMT. ARUNDATHI
Advocates,
H.NO. 8-1-58/5, BANGARU ENCLAVE, JYOTHINAGAR, KARMANGHAT, HYDERABAD

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 4720 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager & Authorized Officer, ...Plaintiff
And
Sri.B.Sudhakar, ...Defendant

To
Sri.B.Sudhakar, S/o.B.Narayana, Aged about 34 Years, Occ: Business, R/o. H.No.1-283-84, Rakasipet, Bodhan, Nizamabad Dist, T.S-503182.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,84,286-48ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-01-2023.In case of your failure to attend before the Court on 27-01-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
Bhagya Raju, Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanager, Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 272 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) & Authorized Officer, ...Plaintiff
And
Sri.P.Sreekanth, ...Defendant

To
Sri.P.Sreekanth, S/o. P.Laxman, Aged about 37 years, Occ:Business, R/o.H.No.18-5-604/A, aliyabad, Shalibanda, Hyderabad-500053.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,00,412-66ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 30-01-2023. In case of your failure to attend before the Court on 30-01-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
Bhagya Raju, Advocates,
Counsel for the Plaintiff,
Flat No,402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanager, Gangaram Village, HYDERABAD-50.

నందీహిల్స్ కాలనీలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ నందీహిల్స్ కాలనీ ఫేజ్-2 కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్లు పెండ్యాల శివపార్వతి, నర్సింహ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటి, ఆఫీస్, ఉద్యోగం పనుల్లో బిజీగా ఉంటున్న మహిళలకు కాస్త మానసిక ఉల్లాసం ఉండేందుకు ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, యాదగిరి రెడ్డి, అంతయ్య, లింగారెడ్డి, రమేష్ గుప్తా, గోపాల్, గిరి, స్వరాజ్య లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా ఇస్మాయిల్



నవతెలంగాణ-సరూర్‌నగర్

తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా ఇస్మాయిల్ గురూజీ నియామకమయ్యారు. ఈ మేరకు సరూర్‌నగర్‌లోని హుడా కాంప్లెక్స్‌లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ గురూజీ మాట్లాడుతూ తన నియామకాన్ని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు కోసం పోరాటం, రైతు కోసం ఆరాటం అనే నినాదంతో ఏర్పడినటువంటి 'తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి' కార్యదర్శిగా నియామకం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వ్యవసాయం, పాడిపంట, పరిశ్రమ , రైతు పంట అమ్ముకునే విధానంలో ఇలా రకరకాల విషయాల్లో గ్రామీణ వాతావరణంలో ఉన్నటువంటి పేద రైతులు ఎన్నో రకాలుగా దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. పంటలు పండినప్పటికీ కూడా కావలసినంత ధర నిర్ణయించుకోలేని పరిస్థితిలో ఉన్న రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ అనుబంధ రంగాల అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి టేకుల మంజులారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సబితా రెడ్డి, ఎన్నారై విభాగం గోవర్ధన్, శ్రీలక్ష్మి, నిషా రెడ్డి, కిషోర్ యాదవ్, రాజు, ఆరూరి నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

దంపతుల ఆత్మహత్య

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. సీఐ వాసవి స్వామి తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా, దువ్వాడ మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన జైదు అలియాస్ నాగారం హనుమంతు (65), అతని భార్య జైదు వెంకటమ్మ (50) అబ్దుల్లాపూర్ మెట్ మండలం, మజీద్ పూర్ గ్రామ పరిధిలోని ఓ సెరికల్చర్‌లో కూలీలుగా పనిచేస్తున్నారు. సెరికల్చర్‌లోని ఓ గదిలో నివాసం ఉంటున్న దంపతులు మంగళవారం రూమ్ గడియ పెట్టుకొని ఉండగా అనుమానం వచ్చిన యజమానులు హనుమంతు కుమారుడు రాజుకు ఫోన్‌చేసి సమాచారం అందించారు. అతను వెంటనే అక్కడికి చేరుకొని పరిశీలించగా తల్లిదండ్రులు ఇద్దరు రూమ్ గదిలో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు గుర్తించారు. మృతికి గల కారణం ఆర్థిక సమస్యలా, ఆరోగ్య సమస్యలా, ఇంకా ఏదైనా సమస్య ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కర్ణాటక రాష్ట్రంలోని కుక్కే శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల్ శ్రీనివాస గుప్త కుటుంబ సభ్యులతో మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

-నవతెలంగాణ, నాగోల్



బాలయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బోడుప్పల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు బొమ్మకు బాలయ్య జన్మదిన వేడుకలను బొమ్మకు బాలయ్య గార్డెన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ముల్లి పావని జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఘట్‌కేసర్

ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చైల్డ్ గార్డెన్ సెంటర్‌లో ఆమె కుటుంబసమేతంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జహంగీర్, అస్లాం, యూసుఫ్ ఫాయుమ్, పిట్ల విజయ్, నిఖిల్, జక్కురి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-హస్తినాపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో
ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఎస్ చైర్మెన్ డాక్టర్ కేపీ శ్రీనివాసరావు, సెక్రటరీ ఎం.కృష్ణకుమార్, కోశాధికారి జె.సుధాకర్, ప్రిన్సిపల్ ఎంఈసీఎస్ డాక్టర్ డి.హనుమంతరావు, ఎస్అండ్‌హెచ్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ డాక్టర్ టి. శేఖరం కన్వీనర్‌గా వ్యవహరించారు. నృత్యంతోపాటు గానం, నృత్యం, సాహిత్య కార్యకలాపాలు, ట్రూత్ అండ్ డేర్‌లో వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల, కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నాగోల్

బండ్లగూడలోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ బాలికల గురుకు పాఠశాల, కళాశాలలో 2023-20 24 విద్యా సంవత్సరానికి (5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.వినీల ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల, కళాశాలలో చేరే విద్యార్థులు ఈనెల 15వ తేదీ నుంచి 30వ తేదీలలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్‌లో సీఈసీ, హెచ్ఈసీ గ్రూపు విద్యార్థులు మాత్రమే అర్హులు అని చెప్పారు.

కారుతో ఢీకొట్టి..ఆపై దాడి చేసిన కార్పొరేటర్ భర్త

నవతెలంగాణ-మీర్‌పేట్

బైకుపై వెళ్తున్న వారిని ఢీకొట్టి..ఆపై తిరిగి ఆ వ్యక్తిపై ఓ కార్పొరేటర్ భర్త దాడి చేసిన ఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ న్యూ బాలాజీ నగర్ కాలనీకి చెందిన బలరామకృష్ణ సోమవారం రాత్రి 10గంటల సమయంలో మీర్ పేట్ చౌరస్తా నుంచి బైక్ పై వెళ్తున్నాడు. అదే సమయంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ భర్త జిల్లెల ప్రభాకర్ రెడ్డి తన కారులో వెళు న్నాడు. ముందు బైకుపై వెళ్తున్న బలరామకృష్ణను వెనుకాల నుంచి ప్రభాకర్ రెడ్డి కారుతో బైకును ఢీకొనడంతో బలరామకృష్ణ అతని స్నేహితుడు కింద పడిపోయారు. దీంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి ప్రభాకర్ రెడ్డి కారులోంచి దిగి బలరామకృష్ణపై దాడి చేశారు. కారుతో ఢీకొట్టి ఆపై తనపై దాడి చేశారని, అసభ్య పదజాలంతో తిట్టాడని ప్రభాకర్ రెడ్డి ఇరువురు ఒకరిపై మరొకరు మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు. కాగా.. ఇద్దరు అధికార బీఆర్ఎస్ నాయకులే కావడం గమనార్హం.

సాంకేతిక లోపంతో నిలిచిన తపాలా సేవలు!

నవతెలంగాణ-నాగోల్

సాంకేతిక లోపంతో తపాలా సేవలు సోమవారం నుంచి నిలిచిపోయినట్టు తెలిసింది. దేశంలోని ప్రధాన కార్యాలయంలో ఉన్న సాంకేతిక బోర్డును మరమ్మతుల కోసం మరొకదానికి అనుసంధానం చేసినప్పటికీ పనిచేయకుండా పోవడంతో తపాలా సేవలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో ఉత్తరాల సరఫరా, ఆర్థిక లావాదేవీలతో పాటు పలు ప్రజా సేవలు ఆగిపోయాయని పోస్టల్ సిబ్బంది ద్వారా తెలిసింది. ఈ సమస్య నాగోల్ డివిజన్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా నెలకొందని వారు అన్నారు. దీంతో తమ అవసరాల కోసం పోస్ట్ ఆఫీసుకి వచ్చిన పలువురు పనులు కాకపోవడంతో తిరుగు ముఖం పట్టారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభతో పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అంధ వైకల్యం నుంచి విముక్తి పొందడానికి కోసం కంటివెలుగు చేపట్టడం జరిగిందని, ఈనెల 18 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగునుందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహాత్మాగాంధీ న్యాయ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఉస్మానియా యూనివర్సిటీ ఇటీవల అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలను నిర్వహించింది. ఈ క్రికెట్ పోటీల్లో మహాత్మా గాంధీ న్యాయ కళాశాల విద్యార్థులు విన్నర్ టీంగా నిలిచారు. కెప్టెన్ మహమ్మద్, వైస్ కెప్టెన్ షాబాద్ కలిసికట్టుగా ఆడి టీమ్‌ను విజయం వైపు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల సెక్రటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటలపై దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థులకు శారీరక శ్రమ ఉండాలి అన్నారు. అప్పుడే విద్యలో ఉత్తమ ప్రతిభను సాధిస్తారన్నారు. చదువుతోపాటు ఆటలో కూడా రాణించాలని ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు కలిసి విద్యార్థులను అభినందించారు. మహాత్మా గాంధీ న్యాయ కళాశాల తరపున క్రికెట్ టీమ్ లో సురేష్, శ్రీకాంత్, అక్షయ్, హిమచంద్, శ్రీనివాస్, నవీన్, సంపత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

కొత్త సీపీకి పాత సమస్యలు

నవతెలంగాణ-హయత్‌నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది, ఉద్యోగులకు అధికారికంగా రావాల్సిన బిల్లులు ఐదునెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. పీసీ నుంచి ఏఎస్ఐ వరకు కిందిస్థాయి ఉద్యోగులకు పీఆర్సీ, 7 ఏరియర్స్, డీఏ ఏరియర్స్ నవంబర్-2022 సరెండర్స్ బైల్స్, 4 నెలల టీఏ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ లోన్స్, భద్రత లోన్స్, ఇతర ఏరియర్స్ ప్రభుత్వ ఆమోదం పొందాల్సి ఉంది. కాగా కానిస్టేబుళ్లకు వచ్చే నెల జీతం డబ్బులు లోన్, ఈఎంఐలకే సరిపోతున్నవి. కరెంటు బిల్లులు, గ్యాస్, ఇంటిపన్ను, పాల బిల్లు, పిల్లల స్కూల్ ఫీజులు, పండుగల ఖర్చులు, కుటుంబ ఆరోగ్య తదితర ఖర్చులను టీఏ, సరేండర్స్, ఇతర ఏరీయర్స్‌తో వచ్చే డబ్బులతో ఇంటిని సర్దుకుని తమ విధులు నిర్వర్తించే వాళ్లమని కానిస్టేబుల్స్ ఆవేదన చెందుతున్నారు. కానీ ఇప్పుడు సదరు బిల్లులు రాక తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని రాచకొండ నూతన సీపీకి తమ గోడు వెల్లడిస్తున్నారు.

పదోన్నతుల కోసం పడిగాపులు

రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2004, 2006, 2007, 2009 బ్యాచ్‌కు చెందిన సుమారు 400 మంది వరకు పదోన్నతి కోసం కానిస్టేబుళ్లు ఎదురుచూస్తున్నట్లు సమాచారం.

హిందూ సంస్కృతికి ప్రతిబింబం భారతీయ పండుగలు

- ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-సరూర్‌నగర్

హిందూ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవే భారతీయ పండుగలు అని సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వన్నడి శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, సరిత, మమత, నిత్య, రమా, వాణి, లక్ష్మి శిరీష ప్రవీణ్, రజనీ, వాణి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని తుర్కయాంజల్ ఫీడర్ శోభానగర్, పాటి గూడ, తుర్కయాంజల్ గ్రామం, ఏవీ నగర్, మాసబ్ చెరువు పరిసర ప్రాంతాలలో మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

'హాత్ సే హాత్ జోడో అభియాన్'కు సిద్ధం

- హైదరాబాద్ డీసీసీ చీఫ్ సమీర్ వలీవుల్లా
- సీనియర్ నేతలతో సన్నాహక సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 26 నుంచి హైదరాబాద్‌లో 'హాత్ సే హాత్ జోడో అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. నగరంలోని అన్ని డివిజన్లలో 'హాత్ సే హాత్ జోడో అభియాన్' ఏర్పాట్లపై సమీక్షించేందుకు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సమీర్ వలీవుల్లా మంగళవారం గాంధీభవన్‌లో సీనియర్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సమీర్ వలీవుల్లా మాట్లాడుతూ.. 'హాత్ సే హాత్ జోడో అభియాన్'లో భాగంగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ క్రికెట్ టోర్నమెంట్లు, మెడికల్ క్యాంపులు, స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని, అన్ని మున్సిపల్ డివిజన్లలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశాన్ని తెలియజేయడానికి మున్సిపల్ వార్డులలో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహిస్తామని, ఇంటింటికీ ప్రచారంలో ప్రతి ఇంటికి రాహుల్ గాంధీ ఫ్లైయర్‌లనూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ ఫ్లైయర్‌లను ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషలలో ముద్రిస్తామని వివరించారు. నివాసితులు రాహుల్ గాంధీ సందేశం స్టిక్కర్లను వారి తలుపులతో పాటు వాహనాలపై అతికించుకునేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. నగరంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ చేసేందుకు హైదరాబాద్ డీసీసీ అన్ని విధాలా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. త్వరలో మెడికల్ క్యాంపులు, క్రికెట్ టోర్నీల పూర్తి షెడ్యూల్‌ను ప్రకటిస్తామని సమీర్ వలీవుల్లా తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సీ.హెచ్ శ్రీనివాస్, బొల్లు కిషన్, సయ్యద్ నిజాముద్దీన్, షేక్ అర్షద్, కోట్ల శ్రీనివాస్, సిరాజ్ ఖాన్ పాల్గొన్నారు.



నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ను డీఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, సూపరిటెండెంట్ జి.రాజ్‌కుమార్, ఈసీ మెంబర్ ముజాహిద్ అలీ, యోగి, అజీజ్, కిరణ్, పరమేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

-నవతెలంగాణ, సిటీబ్యూరో

తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-ఉప్పల్

తెలుగు సంస్కృతి సంప్రదాయాలను, భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని కురుమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షులు తమకొండ రాజేశ్వరి కురుమ అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని ఉప్పల్ కురుమ నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కోటి సునీత, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరగ మల్లేష్, రేపు కృష్ణయ్య, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు గొరిగి ఐలయ్య కురుమ, బండారు మంజుల, కృష్ణ, మోటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ తగాదాలతో అన్న కొడుకుపై దాడి

- తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన యువకుడు

నవతెలంగాణ-బోడుప్పల్

కుటుంబ తగాదాలతో అన్న కొడుకుపై బాబాయిలు, తాత, ఇతర కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుని తండ్రి తెలిసిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ నివాసం ఉంటున్న ఎర్రం సత్యనారాయణకు అతని కుటుంబ సభ్యులకు (తండ్రి, తమ్ముండ్లు, ఇతర కుటుంబ సభ్యులు) గతకొంత కాలంగా కుటుంబ తగాదాలున్నాయి. ఈక్రమంలో సత్యనారాయణ కుమారుడు ఎర్రం భార్గవ్ (21) సోమవార రాత్రి 8:00 గంటల సమయంలో కాలేజ్ నుండి ఇంటికి వస్తుండగా ఎం.కన్వెన్షన్ సమీపంలో సత్యనారాయణ తమ్ముళ్లు హరిందర్, లింగస్వామి, మహేందర్, లక్ష్మయ్య అనురాధ, వాణి కారును అడ్డగించి భార్గవ్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. స్థానికుల సమాచారం ఇవ్వడంతో గాయపడిన భార్గవ్‌ను సమీపంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. అనంతరం తనపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు.

ఇరువర్గాలపై కేసులు నమోదు

సోమవారం రాత్రి కుటుంబ తగాదాలతో ఇరువర్గాల మధ్య జరిగిన దాడి విషయంలో ఇరువురు ఫిర్యాదు చేశారని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఇద్దరి ఫిర్యాదులపై కేసులు నమోదు చేశామని పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డ, మల్లికార్జున్ నగర్‌లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను కార్పొరేటర్ బన్నాల గీత జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్‌లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్ దారిలోని నూతన సీసీ రోడ్డు, మల్లికార్జున నగర్‌లోని సివరేజీ పైప లైన్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నూతన సీసీ రోడ్లు వేస్తున్న సమయంలో ప్రజలకు ఇబ్బంది జరగకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, ఫోటో బాలు, రామానుజం, బాలు, శ్యామ్, బీరప్ప గడ్డ, మల్లికార్జున్ నగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.



నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ను ఏసీజీఈ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం(టీజీవో) హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి నర్సింగ్ రావు మంగళవారం సీనియర్ అసిస్టెంట్ పి.శశిరత్న, పి.సోమిరెడ్డి, సి.కె.మహేందర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజలు, ఉద్యోగుల మన్ననలు పొందడంలో ముందువరుసలో ఉందని తెలిపారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అన్నదానం

నవతెలంగాణ-ఓయూ



విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాదిగ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగ జన్మదినం సందర్భంగా మాదిగ స్టూడెంట్ యూనియన్ ఓయూ అధ్యక్షులు బొర్ర శాంతి కుమార్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మంగళవారం నిరుద్యో గ విద్యార్థులకు ఒక్క పూట భోజనం అందజేశారు. కార్యక్రమం లో బొర్ర శాంతి కుమార్, బోనాల నరేష్, శ్రీనివాస్, ధనబోయిన సుధీర్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి నీలక్కల్ వద్ద అన్నదానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్రాల నుంచి శబరిమలైలోని అయ్యప్ప స్వామి సన్నిధానానికి వచ్చే లక్షలాది అయ్యప్ప భక్తులకు ప్రతిరోజూ 30-40 వేల మందికి అల్పాహారం, అన్నదానం చేస్తున్నామని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్) అధ్యక్షులు క్యాథం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి మెడిశెట్టి రాకేస్లు పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి శబరిమలైలోని నీలక్కల్ మహాదేవుని ఆలయం వద్ద ప్రతిరోజూ 24 గంటల పాటు అల్పాహారం, అన్నదానం అయ్యప్పలకు అందజేస్తున్నామన్నారు. రోజుకు 7 వేల చపాతీలు, కర్రీతో పాటు మంచినీటిని అందిస్తూ వారి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం ఈ నెల 14వ తేదీ వరకు నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి వచ్చే అయ్యప్ప స్వాములకు రుచికమైన ఆహారం అందించలనే ధృడ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. తమ అన్నదాన కేంద్రానికి వచ్చే భక్తులు అల్పాహారం, అన్నదానం చేసిన తర్వాత తాము చేస్తున్న ఈ సేవ దేశంలోని ఏ అయ్యప్ప స్వామి సమితులు చేయడం లేదని ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారని తెలిపారు. 16 ఏండ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు సి.ఎ.అనిల్, కాయక్, విఠల్ ఎప్పుండా, గుర్వాల్ సూర్యనారాయణ, జితేందర్ గౌడ్, విజయేందర్ రెడ్డి, నరేశ్ కుమార్ నర్సింగ్, సంతోష్, శ్రీహర్ పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ముషీరాబాద్



ఫ్యాన్‌కు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిల్కిస్ బేటీ, బిక్రం ఘున్ మూడేండ్ల క్రితం ప్రేమిం చి, పెద్దల అంగీకారంతో పెండ్లి చేసుకు న్నారు. హైదరాబాద్‌లో ఉండాలని భావించి ఇరువురు నెల రోజుల క్రితం నగరానికి వచ్చారు. స్వగ్రామానికి చెందిన రఫికుల్ మొల్లా నివసించే రాంనగర్ హజర్ గల్లీలో ఉంటున్నారు. సోమవారం సాయంత్రం 7 గంటలకు పని నుంచి వచ్చిన బిక్రం ఘున్ స్నేహితులుండే చార్మినార్‌కు వెళ్లారు. ఈ సమయంలో మద్యం తాగొద్దని చెప్పినందుకు రాత్రి 11 గంటల సమయంలో బిక్రంఘున్ తన భార్యను అక్కడే వదిలేసి రాంనగర్‌కు వచ్చాడు. చార్మినార్‌లోనే ఉండిపోయిన బిల్కిస్ మంగళవారం ఉదయం 10 గంటలకు రాంనగర్ వచ్చింది. ఇదే సమయంలో రఫికుల్ మొల్లా వాళ్ల అన్నయ్య ఉండే అల్వాల్‌కు వెళ్లి మంగ ళవారం ఉదయం వచ్చాడు. వీరిద్దరు కలిసి ఇంటి తలుపు తట్టగా ఎంతకీ తలుపు తీయకపోవడంతో అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముషీరాబాద్ పోలీసులు వచ్చిన తర్వాత తలుపులు పగులగొట్టి తెరవగా రూంలో దుపట్టాతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయంపై భార్య బిల్కిన్ బేటీ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ జహంగీర్ యాదవ్ తెలిపారు.

ఎన్టీఆర్ వర్థంతిని నిర్వహించేందుకు కసరత్తు

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుల ఎన్టీఆర్ 27వ వర్ధంతి నిర్వహించేందుకు జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా అధ్యక్షత వహించారు. జనవరి 18న హైదరాబాద్ జిల్లా పరిధిలోగల 14 అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు డివిజన్ల వారీగా ఎన్.టి.ఆర్.వర్ధంతి కార్యక్రమం సందర్భంగా పార్టీ పతాక ఆవిష్కరణలు, పలు సమాజ సేవ కార్యక్రమాలు, పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చాలని నిర్ణయించారు. ఆరోజు ఉదయం ఎన్.టిఆర్ ఘాట్ వద్ద నివాళి కార్యక్రమానికి హాజరు కావాలని సమావేశంలో తీర్మానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్ గౌడ్, ఇన్‌చార్జ్ బిల్డర్ ప్రవీణ్, యాదగిరి రావు, భాస్కర్, షఫీఖ్ షర్ఫాన్, జహీరుద్దీన్ సమర్, బాల కృష్ణ, వీరబాబు, శ్రీకాంత్, జయరాజ్ యాదవ్, రబ్బాని, చంద్రమోహన్ గౌడ్, సత్యనారాయణ, శక్తి ప్రేమ్, బాలరాజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలను నివారించకపోవడం సిగ్గుచేటు

- కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలి

నవతెలంగాణ-ముషీరాబాద్



పోరాడి సాధించుకున్న తెలంగాణలో రైతు ఆత్మ హత్యలను నివారించకపోవడం సిగ్గుచేటు అనీ, పైగా రైతు ఆత్మహత్యలు లేవంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని రైతు ఉద్యమ నాయకులు ప్రొఫె సర్ యాదగిరాచారిలు, ఆర్థిక విశ్లేషకులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ అన్నారు. మంగళవారం బాగ్ లింగంపల్లిలోని ఎంసీపీఐయూ కార్యాలయంలో అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన ఆర్థిక విధానాల ఫలితంగా ప్రారంభమైన రైతు ఆత్మహత్యలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. పాలకులు మారినా విధానాలు మారకపోవడంతో ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు రైతు ఆత్మహత్యల నివార ణకు కనీస చర్యలు చేపట్టకపోవడం విచారకరం అన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర రుణ విముక్తి చట్టాలతో రైతు ఆత్మహత్యలను నివారించవచ్చన్నారు. ఈ నెల 16-31 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరిలో ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కౌలు రైతుల సమస్యలపై ఐక్య కార్యాచరణ రూపొందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి పెద్దాపురం రమేష్, కార్యదర్శి తీగల సాగర్, రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధి ఉషాకిరణ్, నాయకులు వసుకుల మట్టయ్య, మామి డాల భరతూషణ్, సోమిరెడ్డి శ్రీనివాస్, బి.కొండల్రెడ్డి, వనం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

12న డీన్ అవార్డు-2023 ప్రదానం



నవతెలంగాణ-ఓయూ

ఈ నెల 12వ తేదీన జాతీయ ప్రతిభావంతుల దినో త్సవంగా న్యాయ శాస్త్ర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబ రిచిన వారికి డీన్ అవార్డుతోపాటు నగదు బహుమతిని అందజేయనున్నట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ లా ప్రొ.డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం డీన్ కార్యాలయంలో డీన్ అవార్డు-2023 బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ లెక్చర్స్ ఆన్ క్రిమినల్ ప్రొసీ జర్ కోడ్ పుస్తకాన్ని కూడా న్యాయ కళాశాల సెమినార్ హాల్‌లో సాయంత్రం 3 గంటలకు ఆవిష్కరిస్తున్నట్టు ప్రక టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలం గాణ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య, తెలంగాణ ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొ.ఆర్.లిం బాద్రి, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొ.అల్పాశ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటున్నట్టు తెలిపారు. "డాక్టర్ అంబేద్కర్ దక్పథం-రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై ప్రొ.కె.నాగేశ్వర్ కీలక ఉపన్యాసం చేస్తారని తెలిపారు. ప్రత్యేక అతిథిగా యూజీసీ డీన్ ఓయూ జి.మల్లేశం పాల్గొంటుండగా సభాధ్యక్షులుగా ప్రొ.గాలి వినోద్ కుమార్ పుస్తకాన్ని ప్రొఫెసర్ జిబిఆర్ రెడ్డి రివ్యూ చేస్తారని ప్రొ వెంకటేశ్వర్లు స్వాగతం పలకగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాధిక యాదవ్ వందన సమర్పణ చేస్తారని చెప్పారు.

సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



బెంగళూరులో ఆలిండియా సీఐటీయూ మహా సభలను జయప్రదం చేయాలని మంగళవారం మోతీ నగర్ అడ్డా మీద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో సీఐటీయూ కార్యదర్శి బాలు జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం మోతీనగర్ అడ్డా మీద 600 మంది దాకా వివిధ రంగాల భవన నిర్మాణ కార్మికులు పని కోసం ఎదురు చూస్తు ంటారనీ, పనులు కూడా పెద్దగా ఉండటం లేదన్నారు. పెద్దపెద్ద కంపెనీ వాళ్లు బడా కాంట్రాక్టర్లు బిల్డర్లు, బీహార్, ఉత్తరప్రదేశ్, నుంచి తక్కువ డబ్బులిచ్చి, ఎక్కువ శ్రమని వారి దగ్గర నుంచి పొందుకుంటున్నారన్నారు. అంటే వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. స్థానికులకు పనులు కల్పించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్మిక చట్టాలను కాలరాస్తుందనీ, రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామని కార్మికులకు మోసపూరితమైన మాటలు చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, మియా, అబ్బాస్, మహమూద్ సర్దార్, శ్రీను, నర్సమ్మ బీకాంతమ్మ సుశీల, లక్ష్మి పాల్గొన్నారు.

రాకేష్ మాస్టర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు సహజీవనం చేసి 22 ఏండ్ల క్రితం వదిలేసిన చింతా కస్తూరిని వేదిస్తున్న సినీ డ్యాన్స్ మాస్టర్ రాకేష్ మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని టీఎంపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఆయన బాధితులు చింతా కస్తూరి, లక్ష్మి శాన్వి మీడియా యూట్యూబర్ చరణ్ గురువునిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింతా కస్తూరి మాట్లాడుతూ 22 ఏండ్ల క్రితం రాకేష్ మాస్టర్ తనను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుని మోసం చేసి వదిలేశాడనీ, తాజాగా తనపై మొదటి భార్య విడిపోవడానికి గల కారణాలు అంటూ లేని పోని విషయాలు చెబుతూ, బూతులు తిడుతూ మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. దళిత మహిళ అయిన తన పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నాడనీ, ఇదే విషయమై గతంలో పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. రాకేష్ మాస్టర్ నుంచి విడిపోయిన మరో మహిళ లక్ష్మిని కూడా ఇదే విధంగా వేధిస్తున్నారని చెప్పారు. ఈ మహిళలు ఇద్దరికీ ఉపాధి కల్పించినందుకు శాన్వి మీడియా యుట్యూబర్ చరణ్ గురువుని కూడా వేదిస్తున్నరని బాధితులు తెలిపారు. రాకేష్ మాస్టర్ పై త్వరలోనే నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని గారే వెంకటేష్ మాదిగ తెలిపారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన తర్వాత కూడా రాకేష్ మాస్టర్ తీరు మార్చుకోవడం లేదన్నారు. రాకేష్ మాస్టర్ పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

వైద్య ఉద్యోగస్తులకు వేతనాలు చెల్లించాలని

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అధికారుల నిర్లక్ష్యం కారణంగా కింగ్ కోఠి హైదరాబాద్ జిల్లా వైద్య ఉద్యోగులకు 10వ తేదీ వరకు కూడా వేతనాలు అందలేదని వైద్య ఉద్యోగుల జేఏసీ ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస మూర్తి ఆరోపించారు. ప్రభుత్వం మంజూరు చేసినా జీతాలు చెల్లించడం ఆలస్యం అవడం పట్ల తీవ్ర నిరసన తెలియజేశారు. పండుగ సమీపించడం, ప్రతి నెలా ఇ.ఎం.ఐ. లు ఆలస్యంగా చెల్లించడం వల్ల ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

వాటర్ వర్క్స్ జీఎంతో కార్పొరేటర్ సమావేశం

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ శ్రీనివాస్ నగర్ లోని వాటర్ వర్క్స్ ఆఫీస్‌లో జనరల్ మేనేజర్ రమణ రెడ్డితో మంగళవారం సమావేశమయ్యారు. సీతాఫల్ మండిలో జరుగుతున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను కోరా రు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. వాటర్ ట్యాంక్ మరమ్మతులు, మేయింటనెన్స్ కోసం రూ.5 లక్షలతో పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. అధికారులతో కలిసి మేడి బావిలోని ఢెడ్‌లాక్ బిల్డింగ్ వద్ద ఎక్కువగా డ్రయినేజీ వాటర్ రోడ్డుపై నిలుస్తుందనీ, సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.16 లక్షల వ్యయంతో నూతన సివరేజీ లైన్ మంజూరైందని గురువారం డిప్యూటీ స్పీకర్ పద్మారావుతో కలిసి కార్పొరేటర్ సామల హేమ పనులను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రమణ రెడ్డి, డీజీఎం కృష్ణ, మేనేజర్ అన్విత్ పాల్గొన్నారు.



ప్రపంచ హిందీ దివస్ సందర్భంగా కాచిగూడ డివిజన్ బద్రుక కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పాల్గొని ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరే టర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, కళాశాల డైరెక్టర్ కృష్ణబద్రుక, ప్రిన్సిపాల్ మోహన్, రాజేష్, డాక్టర్ అన్సారి, నాయకులు బి.సంతో ష్, ఎం.నర్సింగరావు, బి. భీమరాజ్, బాల ప్రసాద్, సూరి, నాగు, దినేష్, తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-అంబర్‌పేట**

వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రభుత్వం 2018 నుండి వడ్డీలేని రుణాలు ఇవ్వకుండా, డ్వాక్రా గ్రూపు మహిళల వద్ద అధిక వడ్డీలు వసూలు చేస్తూ వారి నడ్డి విరిస్తుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం పలువురు మహిళా మోర్చా నాయకులతో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ వి.మమతను కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రెండు జంట సర్కిళ్లలో 4800 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని, వడ్డీ లేని రుణాలు ఇవ్వని కారణంగా 1300 గ్రూపులు కనుమరుగు అయ్యాయని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే చేతకానితనం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరకాల సుధ, మహిళా మోర్చా నాయకురాళ్లు అరుణరెడ్డి, అలివేలు, పూలమ్మ, వసుంధర, రాజమ్మ, గీత, నాయకులు తల్లాప్రగడ మహేష్, బుచ్చిరెడ్డి, గరిగె శేఖర్, జగన్ మోహన్‌రావ్, కంది శ్రీరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తంగ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్ నగర్‌లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శాలువా కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామకృష్ణగౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ జన్మదిన సందర్భంగా, ఏళ్ళమ్మ బండలోని కార్పొరేటర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, బోయకిషన్, ప్రదీప్ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాసుదేవరావు, షౌకత్ అలీ మున్నా, మౌలానా, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం కోసం వినతి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యం లో సుభాష్ నగర్ 130వ డివిజన్, సురారం కాలనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు అవిజె జేమ్స్, 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగం వీరేష్ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ గణేష్, 129 డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాటం దేవయ్య, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సందర్శకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై ఆలయ నిర్వాహకులు, అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో వెలసిన చిత్తారమ్మ జాతర ఈనెల 20 నుండి 27వరకు వారం రోజులపాటు నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆలయ కాంప్లెక్స్ హాల్‌లో అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ యేటా ఎంతో ఘనంగా జరిగే చిత్తారమ్మ జాతర ఈసారి కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నగరం నలుమూలల నుండి పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను అధికారులు చేపట్టాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రపరచాలని, కరెంటు, మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మళ్లింపు చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులను, దొంగతనాలకు తావు లేకుండా మహిళలకు రక్షణ కల్పించేలా నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాలానగర్ ఏసీపీ గంగారాం, జీడిమెట్ల సీఐ పవన్, ఈఈ గోవర్ధన్, డీఈఈ రూపాదేవి, డీఈ రఘుపతిరెడ్డి, డీజీఎం అప్పల నాయుడు ఆలయ కమిటీ చైర్మెన్ కూన అంతయ్యా గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాల్‌రాజ్, కమిటీ సభ్యులు బుచ్చయ్య, పెంటారెడ్డి, ఆర్.నర్సింహా, జి.నర్సింహా, ఆర్.సత్తయ్య, కృష్ణారెడ్డి, అడ్వైజర్లు ఇంద్రసేనగుప్త, ఇంద్ర సేనరెడ్డి, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు సోమేష్ యాదవ్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు, పెద్ద బాల్ అంజన్‌గౌడ్, ఇబ్రహీం, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలనీలో చోరీకి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

రూ.4.5 లక్షల నగదు,వజ్రాభరణాలు స్వాధీనం





నవతెలంగాణ-బంజారాహిల్స్

తాను పనిచేస్తున్న ఇంట్లోనే భారీ చోరీకి పాల్పడ్డ ఓ ఘరానా నిందితున్ని బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి విలువైన డైమండ్ ఆభరణాలు, రూ.4.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సుదర్శన్ కేసు వివరాలను వెల్లడించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో వ్యాపారి హరిహంత్ జైన్ నివాసం ఉంటున్నాడు. అతని ఇంట్లో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన చంద్రశేఖర్ కుక్కర్‌గా విధులు నిర్వహించేవాడు. ఇంట్లో పనిచేస్తూనే వారి ఆర్థిక స్థితిగతులను గమనించిన చంద్రశేఖర్ చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీనికి తన స్నేహితుని సహకారం అభ్యర్థించాడు. రాజస్థాన్ చెందిన రామకృష్ణ చౌదరిని పిలిపించుకొని జైన్ కుటుంబం గాఢ నిద్రలో ఉండగా గోద్రేజ్ లాకర్‌ను దొంగిలించుకొని వెళ్ళిపోయారు.

బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలు నిందితుల మొబైల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుల్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మొదట తనకేమి తెలియదని బుకాయించినా పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో చోరీ విషయాన్ని ఒప్పుకున్నాడు. దీంతో చోరీకి గురైన రెండు డైమండ్ నెక్లెస్‌లు నాలుగు, డైమండ్ గాజులు, మూడు రింగులు, ఒక బంగారు నక్లెస్‌తోపాటు ఇతర ఆభరణాలు, 4.5 లక్షల నగదు గోద్రెజ్ లాకర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇదే చేస్తూ సంబంధం ఉన్న రామకష్ణ చౌదరి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని ఏసీపీ తెలిపారు. బంజారాహిల్స్ సీఐ నరేందర్ డీఐ ప్రవీణ్ కుమార్ మల్లికార్జున్ సిబ్బంది పాల్గొన్నారు.

అరుదైన గ్రంథం సుశీలకు బహుకరణ



నవతెలంగాణ-కల్చరల్

ఎంతో పరిశోధన చేసి విశేష కృషితో ఘంటసాల పాడిన పాటల విశేషాలు విశ్లేషణలతో కూడిన వేయి పేజీలకు పైగా కల ఉద్గ్రంథం శతాబ్ది గాయకుడు ఘంటసాలను రచయిత చల్లా సుబ్బారాయుడు కళా పోషకుడు రాధాకృష్ణతో కలసి శ్రీత్యాగరాయ గాన సభలో విఖ్యాత నేపథ్య గాయని పద్మ భూషణ్ డాక్టర్ పీ.సుశీలకు బహుకరించారు.

సౌందర్యలహరి జ్ఞానప్రదాయిని



నవతెలంగాణ-కల్చరల్

సౌందర్య లహరి సంపుటిలోని అలనాటి ప్రసిద్ధ పురుషుల మహర్షుల జీవిత విశేషాల మాలిక అవి జ్ఞానప్రదాయం అని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై వంశీ థియేటర్స్ శుభోదయం గ్రూప్ నిర్వహణలో భువనేశ్వరి మారేపల్లి రచించిన వంశీ స్వర్ణోత్సవ ప్రచురణ సౌందర్యలహరి సంపుటి అవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని సంపుటిని అవిష్కరించి మాట్లాడారు. సంపుటిలోని మహనీయుల విశేషాలు మానసిక పరిపక్వతకు, మనోవికాసానికి దోహదపడతాయని అన్నారు. సంపుటిలో ప్రాచీన కాలంలో మహర్షులు కేవలం పురుషులేకాదని, మహిళలు సర్వశాస్త్ర పారంగతులు వున్నారని తెలిపారన్నారు. రచయిత్రి ఆదర్శనీయ సమాజం లక్ష్యంగా సౌందర్య లహరిని అందించారని అభినందించారు. అధ్యక్షత వహించిన సాహితీవేత్త డాక్టర్ వోలెటి పార్వతీశం మాట్లాడుతూ సంపుటి సులభ శైలిలో ఆసాంతం చదివించే విధంగా ఉందని తెలిపారు రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి, కవయిత్రి రాజ్యశ్రీలు సృజనాత్మక రచయిత్రి భువనేశ్వరి అని ప్రశంసించారు. రచయిత్రి భువనేశ్వరి తన సంపుటిని లాంఛనంగా తమ మాతృమూర్తి ఆకెళ్ల సీతా మహాలక్ష్మికి అంకితమిచ్చారు. వంశీ రామరాజు స్వాగతం పలికిన సభలో చరిత్ర పరిశోధకులు కావూరి శ్రీనివాస్, పలేశ్వర శాస్త్రి పాల్గొన్నారు.

త్యాగరాయ ఆరాధానోత్సవాలు ఆరంభం



నవతెలంగాణ-కల్చరల్

త్యాగరాయ గాన సభ నిర్వహణలో కళాసుబ్బారావు కళా వేదికపై త్యాగరాజ స్వామి 176వ ఆరాధ నోత్సవాలు ఆరంభమైనాయి. ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యుడు కోలేటి దామోదర్ పాల్గొని మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కీర్తనలు తమిళులు ఎక్కువగా ఆదరిస్తున్నారని అన్నారు. సంగీతం అధికంగా, సాహిత్యం ప్రధానంగా కీర్తనలు వుంటాయని ఆయన వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో కవి జల్ది విద్యాధర్, భమిడిపాటి ఉష తదితరులు పాల్గొన్నారు. అనంతరం శివ పార్వతి శిష్యబృందం త్యాగయ్య కీర్తనలు గోష్ఠి గానం చేశారు.

సీత వక్కలంక, నిత్య కాశీభట్ల భరతనాట్య ప్రదర్శన

నవతెలంగాణ-కల్చరల్

వంశీ ఆర్ట్ థియేటర్స్, శుభోదయం గ్రూప్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో వంశీ స్వర్ణోత్సవాల సందర్భంగా సుజాతా శ్రీనివాసన్ (అమెరికా) శిష్యురాండ్రు సీతా వక్కలంక (అమెరికా), నిత్య కాశీభట్ల (అమెరికా) 2023 జనవరి 12వ తేదీ సాయంత్రం శ్రీ త్యాగరాయగాన సభలో భరతనాట్యం ప్రదర్శించనున్నారు. ఆ సందర్భంగా వారికి వంశీ-శుభోదయం గ్లోబల్ యూత్ అవార్డు బహూకరించడం జరుగుతుందని వంశీ వ్యవస్థాపకులు శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ శారదాపూర్ణ శొంఠి, సభాధ్యక్షులుగా డాక్టర్ ఓలేటి పార్వతీశం, విశిష్ట అతిథిగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ కలపటపు పాల్గొంటారు.

డబిల్‌పూర్ బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, బాల్ రాంచారి, హరిబాబుల జన్మదిన వేడుకలు సీనియర్ నాయకుడు భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించి కేక్ కట్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భాగ్యరెడ్డి మాట్లాడుతూ ఒకేరోజు నలుగురు డబిల్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామోదర్ రెడ్డి, హరిబాబు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తలారి అశోక్ ముదిరాజ్, సారా శ్రీను, గంగారాం, ప్రవీణ్, గ్రామ అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



బసంత్ సహని ఆస్పత్రిలో ముగ్గుల పోటీ

నవతెలంగాణ-బేగంపేట్

తెలుగుదనం ఉట్టిపడే పండుగ సంక్రాంతి అని బసంత్ సహని హాస్పిటల్ డైరెక్టర్ వీకే వర్మప్రసాద్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని బసంత్ సహని హాస్పిటల్‌లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడవాళ్ల ఎంతో ముచ్చటపడి రంగురంగుల ముగ్గులు వేశారని, అవి ఎంతో అందంగా ఉన్నాయన్నారు ప్రతీ సంవత్సరం డాక్టర్లు, నర్సులు, సిబ్బందితో కలిసి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్లు గిరిజ కృష్ణ, పద్మావతి, దివ్య, సుదర్శన్, పద్మిని, ప్రసాద్, సునీత, పద్మజ, మానస, నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.



మృతదేహానికి మాజీ మేయర్ నివాళ్లు

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ ఓల్డ్ సోనియా గాంధీ నగర్ కాలనీ వాసులు కొండపేట రామచంద్రారెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



పాఠశాలకు రూ. లక్ష విరాళం అందజేత

నవతెలంగాణ-కాప్రా

లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లైన్ మనోహర్ రాజు తన పుట్టినరోజు సందర్భంగా కుషాయిగూడ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు ఒక లక్ష రూపాయలు విరా ళంగా ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మాజీ కార్పొరేటర్ కుషాయిగూడ లైన్స్ హాస్పిటల్ చైర్మెన్ కొత్త రామారావు చేతులమీదుగా నగదును ప్రధానో పాధ్యాయులు కటుకూరి రాజేశ్వరికి అందజేశారు. మనోహర్ రాజు మాట్లాడుతూ శిశు మందిర్ స్కూల్ లో చదువు కున్న విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవిస్తారని, దైవభక్తి, దేశభక్తి సమాజసేవ కలిగి ఉంటారని అన్నారు. ఉపాధ్యాయులు కూడా శాస్త్రీయమైన సంస్కారమంతమైన ఉన్నత విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని తెలిపారు. ఈ స్కూల్లో చదువుకున్న ఎంతో మంది ఉన్నత పదవులు అధిరోహించారని అన్నారు. మనోహర్ రాజుకు పాఠశాల కమిటీ తరఫున కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఏఎస్ఎన్ ప్రసాద్, సమితి కార్యదర్శి బొడ్డుపల్లి గోవర్ధనచారి, కార్యదర్శి పులి వినోద్ కుమార్, గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్ష ప్రశ్నాపత్రంలో చాయిస్ ప్రశ్నలు పెంచాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్
- డీఈవోకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో పదవ తరగతి పరీక్ష ప్రశ్నాపత్రంలో 30 శాతం చాయిస్ ప్రశ్నలు పెంచి విద్యార్థులను ఒత్తిడి నుంచి దూరం చెయ్యాలని, ప్రతిరోజూ పరీక్ష కాకుండా రోజు విడిచి రోజు పరీక్షలను నిర్వహించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే పదో తరగతి పరీక్షల్లో పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయమే.. కానీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలు 2 మార్కులు, 3 మార్కుల ప్రశ్నలకు ఎలాంటి చాయిస్ ఇవ్వలేదన్నారు. వ్యాసరూప ప్రశ్నలూ ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని పెట్టారని తెలిపారు. సెక్షన్లు చేయలేదని, ఈ పద్ధతి వల్లన సిలబస్ మొత్తం ఒకే పేపర్‌లో విద్యార్థులు రాయాలన్నా సమయం సరిపోదని.. ఇలా చేయడం మూలంగా విద్యార్థులు పరీక్ష అంటే ఒత్తిడికి గురయ్య అవకాశముందన్నారు. ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా కరోనాలో ఆన్‌లైన్‌లో సరిగ్గా డిజిటల్ విద్య అందుబాటులో లేని సమయంలో చదువుకోవడం మూలంగా సరైన అభ్యాసన లేని వారని,



ఈ పరిస్థితి దృష్ట్యా కనీసం చాయిస్ లేకుండా చేస్తే విద్యార్థులు నష్టపోతారన్నారు. ఉన్నత విద్యలో చాయిస్ ఉందని, ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి పరీక్షలకు ఉందని.. కానీ పాఠశాల విద్యలో ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తాజాగా విడుదలైన పరీక్ష షెడ్యూల్‌లో ప్రతిరోజూ పరీక్ష ఉందని.. అది విద్యార్థుల్లో ఒత్తిడి పెంచుతుందని, ప్రతిరోజూ కాకుండా రోజు విడిచి రోజు పరీక్ష నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ తరఫున ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కౌన్సెలింగ్ చేస్తామని, కౌన్సిలర్‌లను కేటాయిస్తామని చెప్పినా విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది ఏపీలో అనుభవం ఉందని, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని చాయిస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, ఉపాధ్యక్షుడు నాగేందర్ నాయకులు అజయ్, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు

కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా ఉండాలి



నవతెలంగాణ-కాప్రా

కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యోగ భద్రత కోసం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఈసీఐఎల్ నాయకులు సీహెచ్ భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈసీఐఎల్ కాంట్రాక్ట్ కార్మికుల క్యాలెండర్‌ను యూనియన్ అధ్యక్షుడు సిహెచ్ భాస్కర్ రెడ్డి ఈసీఐఎల్ పరిశ్రమ యందు యూనియన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులకు సంబంధించిన ఏ సమస్య వచ్చినప్పటికీ అందరం సమిష్టిగా నిలబడితే మన సమస్యలను మనం పరిష్కరించు కోగలుగుతామన్నారు. సాధించిన విజయాలు గుర్తుచేస్తూ రాబోయే రోజుల్లో చేయబోయే కృషిని గురించి తెలుపుతూ నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈసీఐఎల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఈ ఏడాది ఈఎల్ (క్యాష్ పెయిడ్) సౌకర్యం కల్పించడం వల్ల దాదాపు ఒక్కొక్క కార్మికుడు సుమారుగా రూ.14 వేలు లబ్ది పొందడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కార్మి కులు ఐక్యంగా ఉండి, ఉద్యోగ భద్రత కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జోషి, ప్రవీణ్, అజయ్, చలం, నాగబాబు, బాలకృష్ణ, రాజశేఖర్, డేవిడ్, పవన్, విజయేశ్వరి, ఈసీఐఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి వెంకటేష్ పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మహిళ అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవారత్న, డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) టీఎన్జీవోస్ యూనియన్ మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ యూనిట్ క్యాలెండర్ – 2023ని గృహకల్ప కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ముజీబ్ మాట్లాడుతూ క్యాలెండర్ విడుదల చేసినందుకు యూనిట్ అధ్యక్షా, కార్యదర్శులను అభినందిస్తూ, అన్ని శాఖలలో నెలకొన్న ఉద్యోగ సమస్యలకు త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని, ఆ దిశగా సంఘం ప్రయత్నాలు మొదలుపెట్టిందని గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులందరూ ఒక భారీ సభ ద్వారా సమస్యలను ప్రభుత్వం



దృష్టికి, కేంద్ర సంఘం నాయకుల దృష్టికి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శంకర్, ఎంఏ ముజీబ్, మఖీమ్ ఖురేషి, శైలజ, హరిప్రియ, కవిత, సంధ్య, దీపిక, సరిత, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-కాప్రా

దేశంలో ఎక్కడ లేని విధంగా నూతన సంస్కరణలు తీసుకువచ్చి రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని టీఎస్ఐఐసీ చైర్మెన్ గ్యాదరి బాలమల్లు, టీఎస్ఐఐసీ ఎండీ వెంకట నరసింహారెడ్డిలు అన్నారు కాప్రా చిన్నతరహా పరిశ్రమల సమాఖ్య 2023 నూతన సంవత్సర క్యాలెం డర్ పరిశ్రమలభవన్‌లో పారిశ్రామి కవేత్తలతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రా ష్ట్రంగా ఏర్పాటైన తరువాత మంత్రి కేటీఆర్ పరిశ్ర మల శాఖ మంత్రిగా టీఎస్ ఐపాస్ ఏర్పాటు చేసి పరిశ్రమల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో అన్ని అనుమతులు



అందిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులను, నూతన పరిశ్రమలను తీసుకువచ్చిన ఘనత కేటీఆర్‌కు దక్కు తుందని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం నూతనంగా దండు మల్కాపూర్‌లో నూతన పారిశ్రామికవాడను ఏర్పాటు చేశామని తెలిపారు. కాప్రా చిన్నతరహా పరిశ్రమల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఎం. సుదాకర్ రెడ్డి, ఎం.అశోక్ గౌడ్, ఉపాధ్యాక్షులు మోహన్ సిద్ధు, సంయుక్త కార్యదర్శి ఎస్కె మస్తాన్, కార్యనిర్వాహక కార్యదర్శి చెంచురెడ్డి, కోశాధికారి ఎం.బాల్‌రాజు, కార్యవర్గ సభ్యులు కేవీఆర్ రెడ్డి, మధుసూదన్ చారి, మాజీ కార్యదర్శి శ్రీనివాస్, సత్యనారాయణ, భాషా నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

12 కేజీల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-శామీర్‌పేట

గంజాయిను విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తిని శామీర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకెళ్తే.. మంగళవారం ఉదయం తూముకుంట బస్‌స్టాప్ నుంచి హైదరాబాద్ వైపు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శామీర్‌పేట పోలీసులు అక్కడకు చేరుకుని అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని తనిఖీ చేశారు. అతని బ్యాగ్‌లో 12 కేజీల డ్రై గంజాయి ఉన్నది. దాంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని గంజాయిని, అతని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తెనాలికి చెందిన బట్ట శశిధర్‌గా గుర్తించారు. అతను బీటెక్ పూర్తి చేసి 3 నెలలుగా కేపీహెచ్‌బీలో నివాసముంటూ పెయింట్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. గుర్తు తెలియని వ్యక్తి నుంచి రెండు రోజుల క్రితం అతను వైజాగ్‌లో గంజాయి కిలో రూ. 1500కు కొనుగోలు చేశాడు. అతను కిలో రూ. 15000 చొప్పున గంజాయిని అమ్ముదామనుకున్నాడు. నిందితుడు నేరం ఒప్పుకోవడంతో అతన్ని రిమాండ్‌కు తరలించారు.

ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-జవహర్‌నగర్



ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్ లోని 25వ డివిజన్‌కు చెందిన శివకుమార్‌కు మంజూరైన రూ.50వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి కార్పొరేటర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న ఆశయాలు కొనసాగించాలి



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓబన్న ఆశయాలు కొనసాగించాలని కార్పొరేటర్ కుతాడి సాయికుమార్ అన్నారు. కార్పొరేషన్‌లోని 20వ డివిజన్ దేవేందర్ నగర్ ఒడ్డెర ఓబన్న విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతు సహాయంగా మంగళవారం కార్పొరేటర్ రూ. 50వేలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఒడ్డెర ఓబన్నకు ప్రత్యేక చరిత్ర ఉందని, నేటి యువతకు ఓబన్న ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు మహనీయుల బాటలో పయనించాలని సూచించారు. అనంతరం స్నేహ యూత్ అసోసియేషన్ కమిటీకి క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిద్దులు యాదవ్, తిరుపతి, సురేష్, రమేష్, యాదగిరి, పోచయ్య, హనుమంతు, అభిలాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను కాపాడాలి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



దమ్మాయిగూడ రాజీవ్ గృహకల్పలో అన్యాక్రాంతం అవుతున్న స్మశాన వాటికను కాపాడాలని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట దమ్మాయిగూడా మున్సిపాల్టీ రాజీవ్ గృహకల్ప వాసులు ఈగ శ్వేత ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప వాసులకు స్మశాన వాటిక కోసం స్థలాన్ని కేటాయించిందన్నారు. కానీ నేడు ఆ స్థలం అన్యాక్రాంతం అవుతుందని తెలిపారు. దీని గురించి స్థానిక మున్సిపాల్టీ, రెవెన్యూ అధికారులకు గానీ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీస స్పందన లేదన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ఎన్నో ఏండ్ల నుంచి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు కాలనీలో చనిపోయిన వారిని అక్కడే దహనాలు చేస్తున్నారని, సమస్య తీవ్రతను గుర్తించి ప్రభుత్వ అధికారులు వెంటనే ఆ స్థలాన్ని కాపాడి కాలనీవాసులకు అప్పగించాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పా రామారావు , ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వరగంటి వెంకటేష్, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి గరిశల సురేందర్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుమేష్, కీసర మండల నాయకులు జూపల్లి రవీందర్, నల్ల మధుసూదన్ రెడ్డి, దయానంద్ గౌడ్, కందడి సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజీవ్ గృహకల్ప నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్‌లోని స్మార్ట్ ఆచివర్స్ స్మార్ట్ స్కూల్‌లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి మాజీ మేయర్ రామ్మోహన్ ,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఐపీఎస్ వర్గాలలో కలకలం రేపిన సీఎస్ సోమేష్ కేడర్‌పై హైకోర్టు తీర్పు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ కేడర్‌కు సంబంధించి రాష్ట్ర హైకోర్టు మంగళవారం ఇచ్చిన తీర్పు రాష్ట్ర ఐపీఎస్ వర్గాలలో కలకలం రేపింది. రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన చీఫ్ సెక్రటరీ హెూదాలో ఉన్న సోమేష్‌కుమార్‌కు తెలంగాణ కేడర్‌కు కేటాయిస్తు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును రద్దు చేయడమే గాక ఆయనను ఏపీ కేడర్‌కు కేటాయిస్తు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభావం ఇంకా ఎంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై పడనుందో నన్న వాడి వేడి చర్చ పోలీసు ఉన్నతాధికార వర్గాలలో సాగుతున్నది. ముఖ్యంగా రాష్ట్ర విభజన సమయంలో ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల కేటాయింపులు రెండు రాష్ట్రాలకు జరిగాయి. అయితే ఆ సమయంలో ఏపీ కేడర్‌కు తాఉము కేటాయించబడినప్పటికి కొందరు ఐపీఎస్ అధికారులు ఆ రాష్ట్రానికి వెళ్లకుండా ఇక్కడే కీలకమైన పోస్టులలో కొనసాగుతున్నారు. ఈ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సదరు అధికారులకు సంబంధించి సర్దుబాటు ధోరణితోటే వ్యవహరిస్తున్నాయని తెలుస్తోంది. కాగా తాజాగా సోమేష్‌కుమార్ కేడర్‌కు సంబంధించి కేంద్ర డీఓపీటీ విభాగం 1917లో వేసిన పిటీషన్‌పై తాజాగా హైకోర్టు తీర్పు నివ్వడంతో ఐఏఎస్, ఐపీఎస్ వర్గాలలో అంతర్గతంగా ఆందోళనకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే ఇటీవలనే రాష్ట్ర డీజీపీగా నియమితులైన అంజనీకుమార్‌కు ఇంకా తెలంగాణ కేడర్‌కు కేటాయించబడలేదని తెలుస్తోంది. తాజా పరిణమాల దృషట్య రాష్ట్ర పోలీసు బాస్‌కు సైతం కేడర్ సమస్య ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయా అనే చర్చ సాగుతున్నది. సోమేష్‌కుమార్ విసయంలో కేంద్ర భ్రుత్వానికి చెందిన డీఓపీటీ విభాగం జోక్యం చేసుకున్న కారణంగా ఆయనకు సమస్య తలెత్తిందని అదే సమయంలో అంజనీకుమార్ విసయంలో ఈ పరిస్థితి తలెత్త బోదని కొందరు పోలీసు ఉన్నతాధికారులు వాదిస్తున్నారు. అదే సమయంలో మరో ఇద్దరు అదనపు డీజీ స్థాయి అధికారుల విషయంలోను కేడర్ సమస్య ఇంకా తొలగి పోలేదు. ముఖ్యంగా ప్రస్తుతం రాష్ట్ర పోలీసు సంక్షేమ విభాగం అదనపు డీజీ అభిలాష బిస్త్, కేంద్రంలో డిప్యూటేషన్‌పై ఉన్న సంతోష్ మెహ్రాల కేడర్ ఏపీగానే కొనసాగుతున్నట్టు తెలిసింది.

సరకు రవాణాలో ద.మ.రైల్వే రికార్డు 9 నెలల్లో 100 మి.టన్నులు లోడింగ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వంద మిలియన్ టన్నులకు పైగా సరకు రవాణా చేసి రికార్డు సృష్టించింది. కేవలం 9 నెలల 9 రోజుల వ్యవధిలో ఈ రికార్డు సాధించినట్టు ఆ సంస్థ మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. జనవరి 9 నాటికి 100.236 మిలియన్ టన్నులను లోడ్ చేసినట్టు పేర్కొన్నారు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 11.5 మిలియన్ టన్నులు అధికంగా సరకు రవాణా లోడింగ్ చేసి, రూ.9,755 కోట్ల ఆదాయం సాధించామన్నారు. గత ఏడాదికంటే తక్కువ టైంలో 24 శాతం పైగా అధిక ఆదాయం వచ్చినట్టు తెలిపారు. 50.35 మిలియన్ టన్నుల (మి.ట) బొగ్గు (17.7శాతం), 26 మి.ట. సిమెంట్ (5శాతం), 5 మి.ట. ఎరువులు (23శాతం), 18.76 మి.ట. ఇతర సరకులు (11శాతం) పై కాలంలో రవాణా జరిగాయన్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆపరేషన్స్ అండ్ కమర్షియల్ విభాగం బృందాన్ని అభినందించారు.

మీరెళ్తే...మాగోడు చెప్పండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శికి టీఎస్‌ఆర్టీసీఈయూ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఖమ్మంలో జరిగే భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) బహిరంగ సభకు హాజరైతే తమ గోడును ఆ వేదికపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుకు వినిపించాలని టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఈయూ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం మగ్దూం భవన్‌లో కూనంనేనిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతించపోవడంతో కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని గుర్తుచేశారు. ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ఆర్టీసీ కార్మికులకు 2017, 2021 వేతన సవరణలు ఆమలు చేయాలని కోరారు. వేతన సవరణ చేయడానికి మునుగోడు ఉప ఎన్నికకు ముందు ఎన్నికల సంఘం నుంచి ఎలక్షన్ కోడ్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం అడిగిందనీ, ఎన్నికలు ముగిసి 60 రోజులు దాటినా ఇప్పటికీ పట్టించుకోలేదని చెప్పారు. వాటితో పాటు పలు పెండింగ్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు కొవ్వూరు యాదయ్య, ఎమ్ఏ మజీద్, సుర్కంటి మోహన్ రెడ్డి, కిషన్‌గౌడ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణితో ఎన్టీపీసీ ఒప్పందం ఏప్రిల్ వరకు 4 లక్షల టన్నులు

వచ్చే ఏడాదిలో 80 లక్షల టన్నుల బొగ్గు సరఫరా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రామగుండంలో ఎన్టీపీసీ నిర్మించిన తెలంగాణ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ (2ఇ800=1,600 మెగావాట్లు) ఫేజ్-1 ప్లాంట్లకు బొగ్గు సరఫరా కోసం ఆ సంస్థ సింగరేణితో ఒప్పందం చేసుకుంది. మంగళవారం సింగరేణి సంస్థ ఈడీ(కోల్ మూమెంట్) జె అల్విన్, ఎన్టీపీసీ తెలంగాణ ప్రాంత పర్యవేక్షక ఉన్నతాధికారి పాల్ సమక్షంలో జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కె సూర్యనారాయణ, ఎన్టీపీసీ జీఎం(ఫ్యూయెల్) తపస్ సాహెూలు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. దీని ప్రకారం ఫేస్ -1 లోని 800 మెగావాట్ల ప్లాంట్‌కు సింగరేణి ఈ ఏడాది ఏప్రిల్ వరకు 4 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయనున్నదని జీఎం(మార్కెటింగ్) కె.సూర్యనారాయణ తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఫేస్ -1 లోని రెండు ప్లాంట్లకు 80 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడానికి ఒప్పందం కుదిరిందన్నారు. సింగరేణి రామగుండంలో ఇప్పటికే అక్కడి ఎన్టీపీసీకి చెందిన 2,600 మెగావాట్ల ప్లాంట్‌కు ఏడాదికి 112 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేస్తున్నదని తెలిపారు. తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాల్లోని 13 ఎన్టీపీసీ ప్లాంట్లకు ఏటా 139 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నట్టు వివరించారు. సమావేశంలో సింగరేణి డీజీఎం (మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, ఎస్వోఎం సురేందర్‌రాజు, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి, ఎస్ఈ రవి శ్రీవాస్తవ, ఎన్టీపీసీ ఏజీఎం ఆవిష్కర్ మెశ్రమ్ పాల్గొన్నారు.

ఇండియన్ కలినరీ టెజర్స్ హంట్‌ను నిర్వహించనున్న షెరటన్ హైదరాబాద్ హెూటల్

నవతెలంగాణ : షెరటన్ హైదరాబాద్ హెూటల్, ఇండియన్ కలినరీ ట్రెజర్స్ హంట్‌తో 2023ను ప్రారంభించింది. దీని ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఆధీకృత, వినూత్నమైన డిషెస్‌ను తయారు చేస్తూనే తమ ప్రాంతీయ కుసిన్లను అత్యంత అందంగా ప్రదర్శించే హెూమ్ కుక్స్ను గుర్తించనున్నారు. ఈసందర్భంగా షెరటన్ హైదరాబాద్ హెూటల్ జీఎం ప్రణయ్ వెర్డియా మాట్లాడుతూ... ఈ 2023లో హైదరాబాద్లో స్థానికులతో పాటుగా అంతర్జాతీయ కమ్యూనిటీ కూడా సమావేశమయ్యే అత్యుత్తమ వేదికగా నిలువాలన్నది షెరటన్ లక్ష్యమన్నారు. షెరటన్ వద్ద తాము ఈ ప్రేమ, అభిమానాన్ని తమ కమ్యూనిటీ పట్ల ఈ ఇండియన్ కలినరీ ట్రెజర్ ద్వారా చూపాలని అనుకుంటు న్నామన్నారు. ఈ మొత్తం కార్యక్రమం తమ బ్రాండ్ లక్ష్యం ద వరల్డ్స్ గేదరింగ్ ప్లేసు అనుగుణంగా ఉంటుందన్నారు. ఫుడ్ అండ్ బేవరేజస్ క్లస్టర్ డైరెక్టర్ చెఫ్ మహేష్ పడాల మాట్లాడుతూ... ఇండియన్ కలినరీ ట్రెజర్స్ ద్వారా హెూమ్ కుక్స్ సిద్ధం చేసిన భారతీయ ప్రాంతీయ వంటకాల అందాన్ని కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రణయ్ వెర్డియా ప్రదర్శించనున్నామన్నారు. ఆహారం, భావోద్వేగాల కలయిక, సంబంధాలను ఒడిసిపడుతుందన్నారు.

ప్రజలే నా రాజకీయ గాడ్ ఫాదర్..

నన్ను టార్గెట్ చేసేందుకు నలుగురు సీఎంలతో బహిరంగ సభ

- పోడు భూముల సమస్యను పరిష్కరించలేదు
- ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి



నవతెలంగాణ-మణుగూరు

ఎవరి అండా లేకుండా రాజకీయాల్లో స్వయం శక్తితో ఎదిగాననీ, ప్రజలే తన రాజకీయ గాడ్ ఫాదర్ అని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు మండలం తోగ్గూడెం పంచాయతీ సమ్మక్క సారక్క ఆలయ ప్రాంగణంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షతన పినపాక నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. దీనికి పొంగులేటి హాజరై మాట్లాడారు. నాలుగేండ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా మౌనంగా భరించానని తెలిపారు. పదవి లేకున్నా ప్రజల్లో ఉంటూ సాయం చేస్తూనే ఉంటానని స్పష్టంచేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు. సంక్రాంతి పండుగలో వచ్చే గంగిరెద్దును కాదనీ, మౌనం అంగీకారం అనుకుంటే సరికాదనీ, మనసులో ఎన్నో బాధలు, గాయాలు ఉంటాయనీ, ప్రేమా, గౌరవం లేని చోట తాను ఇమడలేనన్నారు. సెక్యూరిటీలను తీసేసినా నొచ్చుకోలేదని, ప్రజలే నాకు సెక్యూరిటీ అని తెలిపారు. కష్టపడి సంపాధించిన ధనాన్ని ఇన్‌కమ్ టాక్స్ కట్టిన తర్వాత మిగిలిన దాన్ని ప్రజలకు పంచుతున్నానన్నారు. రాబోయే కాలంలో ప్రజా తీర్పును గౌరవిస్తానన్నారు. నాలుగేండ్లలో పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపులేకపోయారని అన్నారు.

ప్రజలను పాలకులు చిత్రహింసలు పెడుతున్నారనీ, తిరిగి వడ్డీతో చెల్లించాల్సి వస్తుందని పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నికల కోసం రాలేదని చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని వేల కోట్ల రూపాయల పనులు చేశానో, ఎంత సంపాదించానో త్వరలోనే ప్రజల ముందు ఉంచుతానని తెలిపారు. రాష్ట్రం ఏర్పడకముందే పదిమంది కాంట్రాక్టర్లల్లో నేనూ ఒక ప్రముఖ కాంట్రాక్టర్ అని, రాజకీయాల్లోకి వచ్చి కాంట్రాక్టర్‌ని కాలేదన్నారు. నన్ను టార్గెట్ చేసేందుకు ఖమ్మంలో నలుగురు ముఖ్యమంత్రితో బహిరంగ సభ పెడుతున్నారని అన్నారు. ఇబ్బందులు పెట్టినా, ఆర్థికంగా నష్టపోయినా ప్రజల వద్దకు జోల పట్టుకొని అడుక్కుంటూ రాజకీయం చేస్తానన్నారు.

నాలుగేండ్ల కాలంలో కేసీఆర్, తనది తండ్రి కొడుకుల బంధంగా భావించాననీ, కానీ అటువైపు నుంచి ఏమీ దక్కకపోవడంతో రాజకీయ నిర్ణయం తీసుకుంటు న్నానని తెలిపారు. పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నియోజక వర్గంలో తన హయాంలోనే అభివృద్ధి జరిగింద న్నారు. రూ.400 కోట్లు నేనే తెచ్చానని, వాటికి శంకుస్థాపన చేస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని చెప్పారు. భూ కబ్జాలు, భూదందాలు, ఇసుక మాఫియా చేస్తూ కార్ల మీద కార్లు కొంటూ దోచుకుని దాచుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో జాలే ఆదినారాయణ, ముప్వ విజయబాబు, ముత్తినేని సుజాత, కె.వి. రావు, పుచ్చకాయల శంకర్, బల్లెం సురేష్, ఎస్కే బాజీ, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని 117 పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో పొంగులేటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ సమర్పణకు గడువును రెండేండ్ల పాటు పొడిగించాలి

ఓయూ పీహెచ్.డీ విద్యార్థుల ఫోరమ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోవిడ్-19 సమయానికి మినహాయింపునిస్తూ పీహెచ్‌డీ పూర్తి చేసి థీసిస్ సమర్పించేందుకు సమయాన్ని రెండేండ్లు పొడిగించాలని ఓయూ పీహెచ్.డీ విద్యార్థుల ఫోరమ్ డిమాండ్ చేసింది. మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫోరం కన్వీనర్ సీహెచ్.మురళీ, కో కన్వీనర్ కనకారెడ్డి, సభ్యులు మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్‌టైమ్ పేరుతో పీహెచ్‌డీ అడ్మిషన్ లేని వారికి కూడా పట్టాలిచ్చి అవినీతికి పాల్పడిన ఓయూ వీసీపై విచారణ చేపట్టి విద్యావ్యవస్థను కాపాడాలని కోరారు. ఆయన చేసే అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాసిరకం, దొంగ పీహెచ్‌డీలపై యూజీసీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు. దేశంలో ఏ యూనివర్సిటీలో లేని విధంగా ఓయూ 26 మంది సీనియర్ ప్రొఫెసర్లని యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కల్పించారని ఆరోపించారు.

దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో ప్రీ-పీహెచ్‌డీ పూర్తయ్యాక డిపార్ట్‌మెంట్ రీసెర్చ్ కమిటీ (డీఆర్‌సీ) అనుమతితో ఎన్ని సంవత్సరాల్లోనైనా పరిశోధన గ్రంథం (థిసీస్) సమర్పించుకోవడానికి వీలుందని తెలిపారు. కరోనా సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ దాదాపు రెండేండ్లు మూసేశారనీ, ఆ సమయంలో ల్యాబులు, లైబ్రరీలు సైతం మూతపడ్డాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కోవిడ్ సమయాన్ని రెండేండ్లు పొడిగించాలంటూ యూజీసీ చెప్పినా వినకుండా ఆరు నెలల్లో పూర్తి చేయకపోతే పీహెచ్‌డీలు రద్దవుతాయంటూ ఆదేశాలిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్కొక్క ప్రొఫెసర్ కింద 10 నుంచి 15 మంది స్కాలర్లని కేటాయించి అడ్డగోలుగా పీహెచ్‌డీలు పూర్తి చేయించారని విమర్శించారు. ఈ విధంగా దాదాపు 1,500 మంది పీహెచ్‌డీలు రద్దయినట్టు ప్రకటించారని తెలిపారు. సమావేశాలు, ధర్నాలు, ర్యాలీలపై నిషేధం విధించి నిజాం పాలకులను మించి విద్యార్థులపై అక్రమ కేసులను నమోదు చేయిస్తున్నారని విమర్శించారు.

రేషన్ బియ్యం ఎందుకు పంపిణీ చేయలేదు?

- సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పండుగపూట ఇప్పటిదాకా పేదలకు రేషన్ బియ్యం ఎందుకు పంపిణీ చేయలేదో చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు బహిరంగ లేఖ రాశారు. కరోనా కాలంలోనూ గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద కేంద్రం ఇచ్చిన బియ్యాన్ని కూడా పేదలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నదని విమర్శించారు. ఎఫ్‌సీఐ కోసం కొనుగోలు చేస్తున్న బియ్యాన్ని మొత్తం ఫోర్టిఫైడ్ రైస్‌గా ఇచ్చి విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు కేంద్రం చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావాలని కోరారు. పదో తేదీ వచ్చినా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలివ్వకపోవడం, పెన్షనర్ల సొమ్మును ఖాతాల్లో జమచేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగకు పెండింగ్‌లోని నాలుగు డీఏలు చెల్లిస్తారని ఆశిస్తే కనీసం జీతాలు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని తెలిపారు.

అన్ రిజిస్టర్డ్ ఆస్తులను కొనుగోలు చేయొద్దు

- రెరా వైబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోవాలి :టీఎస్ రెరా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అన్ రిజిస్టర్డ్ ప్లాట్లు, ఫ్లాట్లు, విల్లాలు, షాపులను కొనుగోలు చేయవద్దని టీఎస్ రెరా హెచ్చరించింది. ఈ మేరకు మంగళవారం టీఎస్ రెరా చైర్మెన్ సోమేశ్ కుమార్ ఒక ప్రటన విడుదల చేశారు. కొనుగోలు చేసే ముందు ఒక సారిరెరా వెబ్ సైట్ https://rerait.telangana.gov.in/SearchList/Searchలో తనిఖీ చేసుకోవాలని సూచించారు. స్క్వైర్ యార్డ్ ఫ్యాక్టరీ పేరుతో చేవెళ్ల వద్ద గోల్డెన్ పామ్స్ ఎన్ క్లేవ్ (12 ఎకరాలు), కిస్టాపూర్ వద్ద గ్రీన్ స్క్వైర్, ప్రైమ్ ఎవెన్యూ (10.5 ఎకరాలు), రాకంచర్ల వద్ద మ్యాజెస్టిక్ విల్లాస్ (11.5 ఎకరాలు), రాకంచర్ల వద్ద స్టార్ కాలనీ (3.5 ఎకరాల)కు ఎకరాల్లో పెట్టుబడి పెట్టండి... స్క్వైర్ యార్డ్స్‌లో లాభం పొందడి అంటూ ఆ సంస్థ ఫోన్ నెంబర్లు, వెబ్‌సైట్‌తో ప్రచారం చేసుకుంటుందని తెలిపారు.

తెలంగాణలోకి ప్రవేశించిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు

నవతెలంగాణ : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు తెలంగాణలో ఐదు శాఖలతో తన విస్తరణను చేపడుతున్నట్లు ప్రకటించింది. తన విస్తరణలో భాగంగా, ఈ నెలలో మాదాపూర్, కూకట్‌పల్లి, ఏఎస్ రావు నగర్ మరియు సికింద్రాబాద్‌లలో బ్యాంకు తన మొదటి నాలుగు నూతన శాఖలను ప్రారంభించనుంది. బ్యాంకుకు 25 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో బ్యాంకు తన ఉనికిని కలిగి ఉండగా, దేశ వ్యాప్తంగా శాఖలతో 71 లక్షల మంది వినియోగదారులకు సేవలు అందిస్తోంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (SFB) తన సమగ్ర శ్రేణి బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవల ద్వారా తెలంగాణలో సమగ్ర వృద్ధిని పెంపొందించుకునేందుకు కట్టుబడి ఉంది. మాస్ మార్కెట్ బ్యాంకుగా, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు డిజిటల్ బ్యాంకింగ్ మరియు విభిన్న ఆదాయ మార్గాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన మరియు విభిన్నమైన కస్టమర్ బేస్‌ను నిర్మించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఎస్వీకేఎం స్కూల్ అండ్ ఎన్ఎంఐఎంఎస్ జడ్చెర్ల ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్కు భూమిపూజ

నవతెలంగాణ : విశ్వవిద్యాలయం సిబిఎస్ఈ స్కూల్, జడ్చెర్ల వద్ద తన ప్రాంగణంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ భూమిపూజ నిర్వహించింది. ఈ వేడుక మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు, ఐఏఎస్, తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్, మహ బూబ్ నగర్ జిల్లా ఆర్.సుధాకర్, డివిజనల్ ఫైర్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా ముంబై నుండి ఎస్‌పీకేఎం ట్రస్ట్ సభ్యుల సమక్షంలో నిర్వహించ బడింది. భూమి పూజ అనంతరం విచ్చేసిన ప్రముఖు లు పాఠశాల ప్రాంగణాన్ని, బాలురు బాలికల కోసం ఎన్ఎంఐఎంఎస్ విశ్వవిద్యాలయం హాస్టళ్ళు, విశ్వవిద్యాలయం అకడమిక్ బ్లాక్ను సందర్శించారు.విశ్వవిద్యా లయం ప్రాంగణ డైరెక్టర్, డా. సిద్ధార్థ ఘోష్ విశ్వవిద్యాలయం రాబోయే ప్రణాళికల గురించి అతిథులకు క్లుప్తంగా వివరించారు. ఈ వేడుక తరువాత జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డివిజనల్ ఫైర్ అధికారి, ట్రస్ట్ సభ్యులు, ప్రో-వైస్ చాన్సలర్, ఎస్వకేఎం పాఠశాల ప్రిన్సిపల్, ఎన్ఎం ఐఎంఎస్విశ్వవిద్యాలయం-జడ్చర్ల ప్రాంగణం డైరెక్టర్ మొదలైనవారిచే మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.

ఫిబ్రవరి 23 నుంచి హైదరాబాద్‌లో బయో ఆసియా-2023 సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోవిడ్-19 తర్వాత జీవశాస్త్ర రంగంలో వచ్చిన కొత్త అంశాలు, సవాళ్లు, అవకాశాలపై బయో ఆసియా - 2023లో చర్చించనున్నారు. ఫిబ్రవరి 23 నుంచి 26 వరకు హైదరాబాద్‌లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న వేదికలో ప్రపంచ నాయకులు, శాస్త్రవేత్తలు, జీవశాస్త్ర రంగానికి సంబంధించిన చట్టబద్ధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాలు, విద్యావేత్తలు తదితరులు పాలుపంచుకోనున్నారు. కరోనా మహమ్మారి ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలను అందించేందుకు బయో సైన్సెస్ రంగంతో ముడిపడిన భాగస్వాములంతా సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. 20వ బయోఆసియా సదస్సును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నది. ఆరోగ్యసేవలు మానవీయతతో అందరికీ అందించడమెలా? అనే దానిపై భాగస్వాములు వివిధ అంశాల వారీగా చర్చించనున్నారు. ఈ సదస్సుకు ఎర్న్ అండ్ యంగ్ (ఇవై) నాలెడ్జ్ పాట్నర్‌గా వ్యవహరించనున్నది.

ఈ సదస్సులో ప్రజారోగ్య పరిరక్షణలో 20 కొత్త ఔషధాలు, సెల్, జీన్ థెరపీలను అభివృద్ధి చేసిన నోవార్టీస్ సీఇఓ డాక్టర్ వసంత్, మోడర్నా సహ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ రాబర్ట్ లంగర్, కోయలేషన్ ఫర్ ఎపిడమిక్ ప్రిపేర్డ్నెస్ ఇన్నోవేషన్స్ సీఇఓ డాక్టర్ రిచర్డ్ హాట్ చెట్, రీసైలెన్స్ డాక్టర్ రాహుల్ సింఘ్వీ, యూఎస్-ఎఫ్ డీఏ గ్లోబల్ పాలసీ, స్ట్రాటజీ అసోసియేట్ కమిషనర్ డాక్టర్ మార్క్ అబ్డో, మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ ప్లానింగ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గ్రెగరీ మూర్, చికాగో ఇలినాయిస్ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ సర్ఫరాజ్ కె.నియాజీ తదితరులు వివిధ దేశాల నుంచి పాల్గొననున్నారు. మన దేశం నుంచి అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ చైర్మెన్ సతీష్ రెడ్డి, వెల్లూర్ సీఎంసీ గ్యాస్ట్రోఇంటెస్టినల్ విభాగం ప్రొఫెసర్, వైరాలజిస్ట్ డాక్టర్ గంగదీప్ కంగ్ తదితరులు పాల్గొననున్నారు. హైదరాబాద్ మరోసారి బయో ఆసియా సదస్సుకు వేదిక కానుండటం పట్ల రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కె.తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు.

దేశ వైవిధ్య ప్రదర్శనకు జీ20 మంచి అవకాశం

గవర్నర్ తమిళిసై

నవతెలంగాామ బ్యూరో - హైదరాబాద్

ప్రపంచం ఎదుట మన దేశ వైవిధ్యతను ప్రదర్శించేందుకు జీ-20 ప్రెసిడెన్సీ మంచి అవకాశమని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. మంగళవారం రాజ్ భవన్‌లో నిర్వహించిన ఇండియాస్ జీ20 ప్రెసిడెన్సీ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలకు ఆమె అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశాన్ని లోతుగా అర్థం చేసుకునేలా పోటీల్లో పాల్గొన్న భాగస్వాములు ఆసక్తి చూపించారని అభినందించారు. జీ20 అంశం వసుదైక కుటుంబం, ఈ విషయంలో భారతదేశానికి పురాతన కాలం నుంచి అనుభవముందని తెలిపారు. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తంటూ ఆమె గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న ప్రపంచ అగ్రగామి నాయకత్వంలోకి భారత్ ప్రవేశిస్తున్నదని చెప్పారు. లక్ష్యాలను చేరుకోవడంలో ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులకు భయపడొద్దంటూ ఆమె విద్యార్థులకు సూచించారు. వారిలో ఆత్మవిశ్వాసం పెరిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమదైన ప్రత్యేక ప్రతిభతో జన్మిస్తారనీ, వారిలోని ప్రతిభను ఎవరికి వారు గుర్తించేలా ప్రోత్సహించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. అనంతరం ఆమె వ్యక్తృత్వం, వ్యాసరచన, పోస్టర్ పోటీల్లో విజేతలకు పురస్కారాలను, బహుమానాలను అందజేశారు. రాష్ట్రంలోని ఆయా యూనివర్సిటీల నుంచి దాదాపు 500 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా, ఉస్మానియా యూనివర్సిటీ బోధనా సిబ్బంది న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ భవన్ సీనియర్ ఉన్నతాధికారులు, యూనివర్సిటీల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.60వేల కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం

- 2023-24కు గాను కేంద్రం యోచన

న్యూఢిల్లీ : వచ్చే ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న ఆర్థిక సంవత్సరం 2023-24లో ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.50,000 నుంచి రూ.60,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటుకు విక్రయించాలని కేంద్రం యోచిస్తోందని సమాచారం. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డిజిన్వెస్ట్‌మెంట్ అంశంలో దూకుడుగా వ్యవహరించకూడదని భావిస్తోన్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవవత్సరంలో చమురు, బ్యాంకింగ్ రంగాల్లోని పీఎస్‌యూల వాటాల ఉపసంహరణ విషయంలో అచీతూచి వ్యవహరించనుందని ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో పేర్కొంది. "ఇప్పటికే క్యాబినెట్ ఆమోదించిన పీఎస్‌యూల్లో డిజిన్వెస్ట్‌మెంట్‌ను వచ్చే ఏడాది కొనసాగించనున్నాము. వాటాల విక్రయ జాబితాలో ఐడీబీఐ బ్యాంక్, కాన్‌కోర్, బీఈఎంఎల్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్ఎండీసీ స్టీల్, హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్, పీడీఐఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి." అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) సెక్రటరీ తూహిన్ కాంత పాండే తెలిపారు.

రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఒక సాధారణ బీమా కంపెనీని ప్రయివేటీకరించనున్నామని క్రితం బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన విషయం తెలిసిందే. వీటి డిజిన్వెస్ట్‌మెంట్‌లో కొంచెం పురోగతి సాధించామని పాండే తెలిపారు. ఇటీవలి శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఎలాంటి ప్రయివేటీకరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టలేదన్నారు. ఎల్ఐసీ, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంలోని ఐడీబీఐ బ్యాంక్ ప్రయివేటీకరణ ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ బ్యాంక్‌ను కొనుగోలు చేయడానికి విదేశీ పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని తూహిన్ కాంత తెలిపారు. ఐడిబిఐ బ్యాంక్‌లోని మెజారిటీ 60.72 శాతం వాటాలను దేశ, విదేశీ కార్పొరేట్లకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.65వేల కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించాలని మోడీ సర్కార్ గడిచిన బడ్జెట్‌లో లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

డిసెంబర్ కల్లా 200 షోరూంల ఏర్పాటు

దేశవ్యాప్త విస్తరణపై ఫ్రాంక్లిన్ ఇవి దృష్టి

హైదరాబాద్ : విద్యుత్ స్కూటర్ల తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఫ్రాంక్లిన్ ఇవి దేశ వ్యాప్త విస్తరణపై దృష్టి పెట్టినట్టు ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ ముగింపు కల్లా 200 షోరూంలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేసుకున్నట్టు తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడులో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించినట్టు ఆ సంస్థ ఫౌండర్ డాక్టర్ శశిధర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం ఆ సంస్థ కో-ఫౌండర్లు రంజిత్ కుమార్, నవీన్ కుమార్‌లతో కలిసి శశిధర్ మీడియాతో మాట్లాడారు. తమ లక్ష్యాలను చేరుకోవడానికి రూ.50 కోట్లు వ్యయం చేయనున్నామని తెలిపారు. తమ సంస్థ హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్, వైజాగ్, విజయవాడ వంటి 30 నగరాల్లో మొత్తం 54 షోరూంలను నిర్వహిస్తోన్నామన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే 14 షోరూంలు కలిగి ఉన్నామన్నారు. రెండేళ్లలోనే 6వేల పైగా వినియోగదారులను సొంతం చేసుకున్నామన్నారు. కొత్తగా ఫ్రాంచైజీ కోసం 30 మంది ఔత్సాహికులతో చర్చలు జరుగుతున్నాయన్నారు. నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్రికాకు ఎగుమతులు చేస్తున్నామన్నారు.

రూ.25 కోట్లతో జినోమ్ వ్యాలీలో ఆర్అండ్‌డీ

మెటీయరిక్ బయో ఫార్మా వెల్లడి

హైదరాబాద్ : రూ.25 కోట్లతో జినోమ్ వ్యాలీలో పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని మెటీయరిక్ బయో ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ గౌరవ్ కౌశిక్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2023 ముగింపు నాటికి ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అహ్మదాబాద్‌లోని తన ఆర్అండ్‌డి సెంటర్‌ను ఇక్కడికి తరలించనున్నామని తెలిపారు. తొలుత 20-25 మంది సైంటిస్టులను తీసుకోనున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమ సంస్థకు 600 మంది క్లయింట్లున్నారన్నారు. 80 దేశాలకు ఎగుమతులు చేస్తున్నామన్నారు. మెటీయిక్ బయోకు 100కు పైగా ఉత్పత్తులు, 10కి పైగా పేటెంట్లు, 50కు పైగా ట్రేడ్ మార్క్‌లున్నాయన్నారు.

రూ.2 లక్షల కోట్ల సంపద ఆవిరి

సెన్సెక్స్ 637 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలను చవి చూశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 637 పాయింట్లు లేదా 1.04 శాతం పతనమై 60,657కు పడిపోయింది. దీంతో సోమవారం ర్యాలీతో వచ్చిన లాభాలు ఆవిరయ్యాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 190 పాయింట్లు లేదా 1.04 శాతం తగ్గి రూ.18,043 వద్ద ముగిసింది. దీంతో బీఎస్ఈ మార్కెట్ కాపిటలైజేషన్ విలువ రూ.2.02 లక్షల కోట్ల విలువ కోల్పోయి.. రూ.282.64 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. దీంతో రూ.2.02 లక్షల కోట్ల సంపదను ఇన్వెస్టర్లు నష్టపోయినట్లయ్యింది. బీఎస్ఈలోని 3,563 స్టాక్స్‌ల్లో 2,211 సూచీలు నష్టాలను చవి చూడగా.. 1,206 స్టాక్స్ లాభాలను గడించగా.. 149 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న అస్థిర పరిస్థితులు ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరగడం, వడ్డీ రేట్ల పెంపు ఉండొచ్చన్న నిపుణుల అంచనాలు, మాంద్యం భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఆఫీసు లీజింగ్ : నైట్‌ఫ్రాంక్ వెల్లడి

హైదరాబాద్ : నగరంలో వాణిజ్య అవసరాల ఆఫీసు లీజింగ్ భారీగా పెరిగిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ నైట్ ఫ్రాంక్ తెలిపింది. గతేడాది 2022లో హైదరాబాద్‌లో ఆఫీసు లీజింగ్ 67 లక్షల చదరపు అడుగులుగా చోటు చేసుకుందని వెల్లడించింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 12 శాతం వృద్ధితో 10 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందని పేర్కొంది. దేశంలోని ఎనిమిది టాప్ మార్కెట్లలో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచిందని పేర్కొంది. ఈ డిమాండ్‌కు కారణం ఇన్ఫర్మేషన్ టెక్నలాజీ రంగమే ప్రధాన కారణమని పేర్కొంది.

బాదములతో ఆరోగ్యవంతమైన హార్వెస్ట్ పండుగను వేడుక చేసుకోండి

నవతెలంగాణ : హార్వెస్ట్ పండుగను ప్రపంచవ్యాప్తంగా వేడుక చేసుకుంటారు. అయితే బాదములతో విభిన్న ప్రాంతాల్లో విభిన్న పంట కాలాలకు అనుగుణంగా ఈ పండుగను వేడుక చేసుకోవడం కనిపిస్తుంటుంది. ఈ సందర్భంగా న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడు తూ... సాధారణ వేడుకల్లో సంప్రదాయ స్వీట్లు, రుచులకు ప్రత్యామ్నాయాలను ఆరోగ్యవంతమైన అవకాశాలతో అందిస్తున్నామన్నారు. అలాంటి ఓ అవకాశం బాదములు అన్నారు. సాధారణంగా ఈ బాదములు ఎన్నో భారతీయ వంటకాలలో చక్కగా మిళితమవుతాయన్నారు. బాదములలో గొప్పతనమేమి టంటే, అవి అత్యంత సులభంగా రుచిని అందిస్తాయన్నారు. సుప్రసిద్ధ భారతీయ టెలివిజన్, సినీ నటి నిషా గణేష్ మాట్లాడుతూ... తమ కుటుంబ సంప్రదాయంలో భాగంగా పొంగల్ను వేడుక చేసుకుంటామన్నారు. అయితే తాను మాత్రం కాస్త వైవిధ్యంగా, వీలైనంత ఆరోగ్యవంతంగా ఈ బహుమతులు అందిస్తుంటానన్నారు. ఈ కారణం చేతనే తాను ఓ బాక్సు బాదములను కూడా దానిలో ఉంచేందుకు ప్రయత్నిస్తుం టానన్నారు. మీ రోజువారీ డైట్లో బాదములను భాగం చేసుకోండని అన్నారు.